VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిస్టర్డు నెం A 193

ఉమ్మడి రిజర్వు పోలీసు బలగం ఏర్పాటుకు కేరళ అనంగీకారం

తిరువనంతపురం, జూలై 7

దక్షిణ మండలంలో ఉమ్మడిగా రిజర్వు పోలీసు బలగం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు కేరళ ప్రభుత్వం అనను కూలంగా ఉన్నట్టు పత్రికలలో వార్తలు వెలువడినాయనీ, ఇందులో యథార్థం ఉన్నదా అని నేడు శాసనసభలో అడిగిన ప్రశ్నకు 'అవునని' ముఖ్య మంత్రి శ్రీ నంబూద్రిపాద్ సమాధానం యిచ్చారు.

విశాలాంధ్ర

సంపుటి 7 * విజయవాడ మంగళవారం ఆషాఢం 17-1880 [జూలై 8-1958] * సంచిక 108

'ఇంతలో సరకుల రవాణాను జాతీయం చేసుంటాము'

ఆంధ్రశాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, జూలై 7

సరకుల రవాణాను ఇంతలో జాతీయం చేయబోమని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు ఆంధ్ర శాసనసభలో తెలియ జేశారు.

ఆంధ్రలెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రారంభం: సభ్యుల ప్రమాణస్వీకారం

అధ్యక్షుడుగా శ్రీ మాడపాటి హనుమంతరావుగారి ఏకగ్రీవ ఎన్నిక

అంతరానితనం రాజకీయాల్లో కూడా తగదని రాజాజీ హెచ్చరిక

నంబూద్రిపాద్‌తో కలిసి ప్రసంగించినందుకు తప్పుపట్టిన వారిపై విమర్శ

మద్రాసు, జూలై 7

మొన్న మద్రాసులో జరిగిన శాంతిసదస్సు సందర్భంలో కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్‌తో కలిసి ఒక వేదికనుంచి ఉపన్యసించినందుకు విమర్శించిన పత్రికలకు శ్రీ చక్రవర్తుల రాజగోపాలాచారి నేడు చాలా ఘాటుగా జవాబిచ్చారు.

స్టార్‌హోం శాంతి మహాసభను బలపరచడం కోసం లక్ష్మీపురం యువజన సంఘం వారేర్పాటుచేసిన బహిరంగ సభలో రాజాజీ ప్రసంగిస్తూ "నేను అస్పృశ్యతను ఏనాడో నిషేధించాను. ఈ నాడు పాత్రికేయులు కోయతున్నారు కదా అని తిరిగిదాన్ని చేబట్టి తలుచుకొన లేదు" అన్నారు.

"శాంతిసదస్సును ఏర్పాటు చేసిన వారితో నేను కలవడం చూసి కొందరు తప్పుపట్టడం చిత్రంగా వుంది. ఈ విమర్శనలను చూస్తే ఆ విమర్శకులకు సదస్సు ఆశయం ఏమీ తెలిసినట్లు కనిపిస్తోంది.

"మద్రాసు నలుమూలలా మంట తగిలి తగలబడు తున్నప్పుడు మీకు సహాయం చేయడం కోసం కమ్యూనిస్టులు కిడపలతో నీళ్లు తెస్తే వారితో కలవం పొమ్మంటారా?" అణుధార్మికధూళిపాతం అగ్నికిన్నా ప్రమాదకరమైనదని నోబెల్ బహుమాన గ్రహీతలైన జీవ శాస్త్రజ్ఞులు, రసాయన శాస్త్రజ్ఞులు, జ్యోతిశాస్త్రజ్ఞులు చెబుతున్నారు. రేడియోధార్మిక విషం సోకితే అతి తరతరాల వరకూ పీడిస్తుంది అందుకని కమ్యూనిస్టులు అణ్వాయుధ పాటవ పరీక్షలను ఖండిస్తున్నప్పుడు ఆ ఖండనలో వారి వుద్దేశం తప్పైనప్పటికీ మనం వారిని సమర్థించి తీరాలి.

నంబూద్రిపాద్‌తో కలసి ప్రసంగించినందుకు నన్ను పత్రికలు, "తెలివి గలవ్యాఖ్యానాలు" విరుగ్గొనడం చూసి ఆశ్చర్యపోయాను. కమ్యూనిస్టుపార్టీని గొప్ప చేయడంకోసమే ఆ గోష్ఠీ హోలుసమావేశాన్ని జరిపిన్నట్లయితే సమావేశ కర్తలకు నన్నక్కడికి రప్పించడం అసాధ్యమైవుండేది. ఆ సమావేశానికి రావలసిందని నన్ను పిలిచినవారు నంబూద్రిపాద్ కాదు. ఆ సమావేశానికి నంబూద్రిపాద్‌ను కూడా ఆహ్వానించవలసిందని సమావేశ కర్తలతో చెప్పింది నేను. ఇప్పుడు ప్రపంచం దృష్టి అంతా ఆకుపైనే వుంది అందుకని ఆయనను ఈ సమావేశానికి తోడ్కొని రమ్మన్నాను. అని రాజాజీ చెప్పాడు.

తాను మద్రాసు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు 1952 లో కమ్యూనిస్టులు తన ప్రధాన శత్రువులు అని చెప్పడం నాటి పరిస్థితులను అనుసరించి విపులంగా వివరించి ఇలా అన్నారు.

అప్పటి నా విధానానికి నిజమైన ప్రతిధ్వంధులు కమ్యూనిస్టులు. వారి సంఖ్య పెద్దది. ఇతరచిల్లర ప్రతిపక్షాలన్నింటినీ గుడిగుచ్చి నా వారి బలం అట్టే వుండేదికాదు. నేను చిత్రమైన పరిస్థితుల్లో పదవిలోకి రావలసివచ్చింది. అందుకని కమ్యూనిస్టులను ప్రధాన శత్రువుగా భావించడమే నా విధానమనీ, ఆదినుంచి అంతరవరకు అదే. నా విధానమని చెప్పవలసి వచ్చింది. నేనప్పుడన్నమాట అదే అయితే అంత మాత్రాన కమ్యూనిస్టు సభ్యులంటే నా కిష్టంలేదని అర్థం తీయవచ్చునా? వారు నన్ను ఏ పెళ్ళికైనా ఆహ్వానిస్తే పోకూడదని అంటారా?

కమ్యూనిస్టులు (అమృతసర్ కాంగ్రెసు మహాసభ తర్వాత), 'హింసా పద్ధతులను' విడనాడాలని నిర్ణయించుకొన్నారు. వారిప్పుడు రాజ్యాంగానికి కట్టుబడి పనిచేస్తున్నారు. అందుకని వారిని రాజకీయ ప్రతిద్వంధులను అస్పృశ్యులుగా పరిగణించడానికి వీల్లేదు అని రాజాజీ అన్నారు.

ఎగువసభలో పార్టీల బలాబలాలు

హైదరాబాద్, జూలై 6

ఆంధ్ర ప్రదేశ్ ఎగువ సభలో పార్టీల బలాబలాలు యీ విధంగా ఉన్నాయి. మొత్తం స్థానాలు 90. ఇందులో కాంగ్రెస్ 48, కమ్యూనిస్టు పార్టీ 11, కమ్యూనిస్టుపార్టీ బలపరచిన స్వతంత్రులు 2, సోషలిస్టులు 2, స్వతంత్రులు 27 స్థానాలు కల్గి వున్నారు.

పట్టభద్రుల నియోజకవర్గం నుండి గెల్చిన యిద్దరు సభ్యులు, గవర్నరు నామినేట్ చేసినవారిలో నల్గురు సభ్యులు కాంగ్రెస్ పక్షంలో చేరుకున్నమీదట బలాబలాలు యీవిధంగా వున్నాయి.

ఇప్పుడు ఉపాధ్యక్షుడుగా కాంగ్రెస్‌చే ప్రతిపాదించబడిన శ్రీ జి. ఎస్. రాజు గవర్నరు నామినేట్ చేసిన వారిలో ఒకరు.

తెలుగుజాతి అభ్యున్నతికి కృషిచేసిన మహావ్యక్తి అని అధ్యక్షునికి అన్నిపక్షాలవారి అభినందనలు

హైదరాబాద్, జూలై 7

నేటి ఉదయం జూబిలీహాల్ భవనంలో జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవంతో ఆంధ్రప్రదేశ్ ఎగువసభ తొలిసారిగా ప్రారంభమైంది.

పద్మవిభూషణ మాడపాటి హనుమంతరావుగారు ఎగువసభకు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

సభాధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, ప్రతిపక్షం తరపున శ్రీయుద్దం మొహియుద్దీన్‌గార్లు సూతి నాధ్యక్షుణ్ణి గౌరవ పురస్కారంగా వేదికపైకి తోడ్కొని వచ్చారు.

కమ్యూనిస్టు నాయకులు శ్రీ యుద్దం మొహియుద్దీన్, శ్రీ కొల్లా వెంకయ్యగార్లు శ్రీ మాడపాటి హనుమంతరావుగారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు అభినందిస్తూ వారు ఆంధ్రజాతికి చేసిన మహోత్కృష్టమైన సేవను కొనియాడారు. తెలంగాణాలో విద్యాభివృద్ధికి, గ్రంథాలయోద్యమానికి ఎంతగానో పాటుపడ్డారనీ, ఆంధ్ర మహాసభ ఉద్యమ సంస్థాపకులలో ఒకరని అన్నారు. అణగారిఉన్న తెలంగాణా ప్రజలలో స్వాతంత్ర్య వాంఛను, తెనుగు జాతీయ భావాలను ప్రజ్వలింపజేసింది హనుమంతరావుగారేనని అన్నారు.

శ్రీ కొల్లా వెంకయ్యగారు తమ ప్రసంగంలో సభాధ్యక్షుడు అధ్యక్షుని ఎన్నికవిషయంలో ప్రతిపక్షం వారిని సంప్రదించకపోయినప్పటికీ, వ్యక్తిగా శ్రీ హనుమంతరావుగారి ఘనతనుబట్టి ఆయన చేసిన అసమాన ప్రజాసేవను బట్టి వారికే బలపరచాలని ప్రతిపక్షం నిర్ణయించుకొన్నదని అన్నారు.

సభ్యులందరూ మీకంటే మిగిలిన అందరూ తమ ప్రమాణాలను స్వీకరించారు తాత్కాలిక అధ్యక్షుడుగా శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ఈ కార్యక్రమాన్ని నడిపించారు.

జూబిలీహాలులో ఒక భాగాన్ని ఎగువసభ సమావేశాలు జరపడానికి వీలుగా నిర్మాణం చేశారు.

అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీహనుమంతరావుగారు తెలంగాణా కు, మొత్తం దేశానికి చేసిన సేవను ఉద్ధరిస్తూ 27 మంది సభ్యులు మాట్లాడారు.

అధ్యక్షుడుగా శ్రీ మాడపాటి వారిని ఎన్నుకొని ఈ సభ తన్నుతాను గౌరవించుకొన్నదని సభాధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

నూతన అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావుగారు మాట్లాడుతూ తనకీ గౌరవం చేకూర్చిన సభ వారికి, తనను అభినందిస్తూ మాట్లాడిన వారికి కృతజ్ఞత తెలిపారు. పార్టీ విభేదాలున్నప్పటికీ ప్రతిపక్షంవారు తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంలో చూపిన విశాల దృక్పథానికే తాను కూడా సభా కార్యనిర్వహణలో చూపగలనన్నారు.

తాను వృద్ధాప్యంలో వున్నప్పటికీ ఉత్తమమైన దానినంతనూ ఆదరణలో పెట్టడానికి కృషి చేస్తానన్నారు.

సభ వారు లేపు సమావేశమై ఉపాధ్యక్షుని ఎన్నుకుంటారు.

ఈ వేళ సాయంత్రం 4-30 గంటలకు రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ఎగువసభకు ప్రారంభోత్సవం జరుపుతారు.

శ్రీ మాడపాటి జీవిత సంగ్రహం

'ఆంధ్ర పితామహ' అని పేరొందిన శ్రీ మాడపాటి హనుమంతరావుగారు 1885 జనవరి 27 వ తేదీన జన్మించారు. వరంగల్లులో విద్య నభ్యసించారు. నైజాం లెజిస్లేటివ్ కౌన్సిల్ లో 14 సంవత్సరాలపాటు సభ్యులుగా వున్నారు. అటు పిమ్మట 28 సంవత్సరాలపాటు న్యాయవాదిగా పని చేసి, ఆ వృత్తినుంచి విరమించారు.

నైజాం సంస్థానంలో ఆంధ్రుల విద్యాభ్యాసానికి విశేషంగా కృషి చేశారు.

తెలంగాణా ప్రాంతంలో సమాజ నిరాకరణోద్యమంలో పాల్గొన్న ప్రథములు.

1930 లో తెలంగాణాలో ఆంధ్ర మహాసభను స్థాపించిన ముఖ్యులలో శ్రీ మాడపాటి హనుమంతరావుగారు ఒకరు. నైజాం నవాబుపాలనలో ఆంధ్ర మహాసభ నిర్వహణ ఎన్నో కష్ట నష్టాలతో కూడినదైనప్పటికీ, ఎట్టి దశలలో ఆంధ్రమహాసభ వ్యాప్తికి కృషి చేశారు. ఆంధ్ర మహాసభకు మొట్ట మొదటి కార్యదర్శిగా పని చేశారు. నాలుగో మహాసభకు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ మేయరుగా మరుసగా మూడుసార్లు ఎన్నికయ్యారు.

రాజకీయ రంగంలో ప్రత్యక్ష పాత్ర తీసుకోకుండా, ముఖ్యంగా సాంఘిక, సాంస్కృతిక, సారస్వత ఉద్యమాలలో పనిచేస్తూ వచ్చారు.

కేంద్ర ప్రభుత్వం, మూడేళ్ళ నాడు ఆయనకు 'పద్మ విభూషణ' బిరుదు ప్రదానమిచ్చింది.

శ్రీ మాడపాటి శాసనసభ నియోజకవర్గంనుంచి ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు.

కాంగ్రెసులో చేరిక

గవర్నరు వారిలో అయిదుగురు అప్పుడే నామినేట్ చేసిన కాంగ్రెసు శాసనసభా పక్షంలో సభ్యులుగా చేరిపోయారు. వారి పేర్లిని:

శ్రీమతి కడప రామనుబ్బమ్మ, శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి, శ్రీ బిక్కిన వెంకటరత్నం, జి. సుబ్బరాజు, పెమ్మరాజు వెంకటరావు.

పట్టభద్రుల నియోజకవర్గంనుంచి స్వతంత్రులుగా ఎన్నికైన శ్రీ యస్. వెంకటసుబ్బయ్య, యస్. బి. పి సత్యనారాయణరావుగార్లు కూడా కాంగ్రెసు పార్టీలో సభ్యులుగా చేరారు.

ఎగువసభలో కాంగ్రెస్ పక్షబలం ఇప్పుడు 41 నుంచి 48 కి పెరిగింది

కాంగ్రెసు శాసనసభా పక్ష సమావేశం

హైదరాబాద్, జూలై 6

కాంగ్రెసు శాసనసభా పక్షం నేడిక్కడ సమావేశమై, ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడుగా శ్రీ మాడపాటి హనుమంతరావుగారినీ, ఉపాధ్యక్షులుగా శ్రీ జి సుబ్బరాజుగారినీ నిలబెట్టాలని నిర్ణయించారు.

ఉపాధ్యక్ష పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించబడిన శ్రీ సుబ్బరాజుగారు విజయవాడలో 'సిరీస్' కుందుల కర్మాగారం అధిపతి; కౌన్సిల్‌కు నామినేట్ చేయబడినవారు.

కుర్లా మోటారు ఫ్యాక్టరీ కార్మికుల సమ్మెపోరాటం

సానుభూతిసమ్మెకు హింద్ మజ్దూర్‌సభ విజ్ఞప్తి

బొంబాయి, జూలై 6

కుర్లాలోని మోటారు ఫ్యాక్టరీ కార్మికులు సుమారు 5 వేల మంది ఇప్పటికి 86 రోజులుగా సమ్మెచేస్తున్నారు. వీరి సమ్మెపోరాటాన్ని బలపరచడంకోసం సానుభూతిగా ఒక రోజుసమ్మె చేయవలసిందని హింద్ మజ్దూర్ సభవారు బొంబాయి కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.

సమ్మె తేదీ నిర్ణయించడం కోసం వివిధ కార్మిక సంఘాల నాయకుల సమావేశాన్ని జూలై 8 వ తేదీన జరపడానికి నిర్ణయించారు.

తమకునచ్చిన కార్మిక సంఘంలో చేరడానికీ, నచ్చిన నాయకుణ్ణి ఎన్నుకొనడానికి కలహక్కు కోసం సమ్మెసాగిస్తున్న కుర్లా కార్మికులను అభినందిస్తూ ఒక తీర్మానం చేశారు.

ఈ సమ్మెవల్ల ఇంతవరకు ఆరు కోట్ల రూపాయల మేరకు ఉత్పత్తి నష్టమైనదనీ, అయినా కేంద్రం సమ్మెను పరిష్కరించకుండ వూరుకోవడం క్షాత్యంగాలేదనీ వారు పేర్కొన్నారు

కంపెనీవారు 125 మంది కార్మికులపై కేసులు పెట్టారు.

ఆజాద్‌కాశ్మీర్ విముక్తి

జాతీయమహాసభ శాసన సభ్యుల తీర్మానం

శ్రీనగర్, జూలై 6

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతాన్ని విముక్తి చేయడానికి త్వరలోనే తగు చర్యలు గైకొనాలని జాతీయ మహాసభ శాసన సభ్యులూ, నాయకులూ కలిసి నేడు తీర్మానించారు.

భద్రతా సమితివారు కాశ్మీరుపై పాక్ ఆక్రమణను తొలగించజేయలేకపోయారు. కనుక కాశ్మీర్ విముక్తి ఉద్యమాన్ని నడిపించిన జాతీయ మహాసభ ఆక్రమణను అంతం చేయడానికి త్వరలోనే తగుచర్యలు గైకొనాలి పాక్ ఆక్రమణలిందనలిగిపోతున్న పదిలక్షలమంది కాశ్మీరీలకు విముక్తి కల్పించాలి అని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

విముక్తి మార్గాలను ఆ తీర్మానంలో ఏవీ పేర్కొనలేదు కాని అవసరమైతే పాక్ ఆక్రమిత ప్రాంతంలోకి శాంతి యాత్రగా ప్రవేశించడం కోసం 50 వేలమంది వాలంటీర్లను సమీకరించాలని వీరు నిర్ణయించినట్లు తెలుస్తోంది

లక్నో, జూలై 5

ఇన్సాఫిలిటిస్ అనే జబ్బుకన్న గత రెండురోజుల్లోను ఇక్కడ 2-9 సంవత్సరాలమధ్య వయస్సుగల పిల్లలు 11 మంది చనిపోయారు.

అసే జబ్బుగానే అనుమానిస్తున్నారు ఉష్ణోగ్రత పెరగడం, మగతగా ఉండడం, కాళ్ళూచేతులూ కొట్టుకోవడం, పక్షవాతం కమ్మడం వగైరా లక్షణాలన్నీ ఏర్పడతాయి ఈజబ్బు సర్వసామాన్యంగా పిల్లలకే వస్తుంది.

కలకత్తాలో అఖిల పక్ష సమావేశం

2 లక్షల మంది జ్యూట్ కార్మికుల కోర్కెలను బలపర్చుతూ తీర్మానం

కలకత్తా, జూలై 6

దేశంలోని 2 లక్షలమంది జ్యూట్ కార్మికుల కోర్కెలను బలపర్చే నిమిత్తం నేడిక్కడ వివిధ కార్మిక సంఘ నాయకుల సమావేశం జరిగింది. ఇలాంటి ఐక్య సమావేశం జరగటం గత పదేళ్ళలోనూ ఇదే మొదటిసారి.

ఈ ఐక్య సమావేశానికి పశ్చిమ బెంగాల్ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి మైత్రీబోసు అధ్యక్షత వహించారు. కమ్యూనిస్టునాయకుడు శ్రీ బంకిం ముఖర్జీ, రాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కాళీ ముఖర్జీ, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జతిన్ చక్రవర్తి, హింద్ మజ్దూర్ సభ ప్రతినిధి శ్రీ రామచంద్ర శర్మగార్లు ఈ సమావేశంలో ప్రసంగించారు.

జూట్ పరిశ్రమలో కార్మికులతో సంప్రతించకుండా రేషనలైజేషన్ అమలు జరపరాదనీ, జూట్ పరిశ్రమలో కార్మికుల జీతాలు నిర్ణయించేందుకు వేతన నిర్ణాయక సంఘం నియమించాలనీ ఈ సమావేశంలో తీర్మానించారు.

బ్రిమోనీదీవి చర్చలు

గ్రీకు విదేశాంగమంత్రి రాక

బెల్‌గ్రేడ్, జూలై 6

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో, విదేశ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌తో కలిసి ఈవేళ బ్రిమోనీ దీవి చేరారు. ఈ దీవిలో వీరిద్దరూ రేపు గ్రీకు విదేశాంగమంత్రితో సంప్రతింపులుజరుపుతారని తెలుస్తోంది.

గ్రీకు విదేశాంగమంత్రి ఎమంగాలోస్ ఎవరాఫ్ యుగోస్లావ్ విదేశాంగమంత్రి పాపావిక్ ఆహ్వానంపై రేపు బ్రిమోనీదీవికి వస్తున్నారని బెల్గ్రేడ్‌లోని విశ్వసనీయ వర్గాలవారు చెప్పుతున్నారు.

యుగోస్లావ్ విదేశాంగమంత్రి పాపావిక్, ఐక్య అరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి డాక్టర్ మహ్మద్ ఫౌజీలిద్దరూ ఇప్పుడు బ్రిమోనీ దీవిలోనే వున్నారు.

లెబనాన్ అంతర్యుద్ధ నివారణకు యత్నాలు

కొత్త అధ్యక్షుని ఎన్నికను గురించి రాజకీయ నాయకుల సంప్రదింపులు

బీరూట్, జూలై 6

ఇప్పటికి రెండు నెలలుగా సాగుతున్న అంతర్యుద్ధాన్ని నివారించడంకోసం లెబనాన్ రాజకీయ నేతలు నేడు పరస్పర సంప్రదింపులు ప్రారంభించారు.

ఇక్కడి పోరాటాన్ని ఇక్కడే ఏదో ఒక విధంగా పరిష్కరించాలి కాని పైనుంచి పరిష్కరించడం సాధ్యంకాదు అని పార్లమెంటు సభ్యులలోను, మంత్రులలోను అధిక సంఖ్యాకులు అభిప్రాయ పడుతున్నట్లు కనిపిస్తోంది.

పొరుగునున్న సిరియానుంచి పెద్ద పెట్టున పితూరిదార్లు వస్తున్నారు అని లెబనాన్ ప్రభుత్వం చేసిన ఆరోపణను నిరాధారమని త్రోసివేస్తూ బైరూత్ పరిశీలకులు ప్రకటించారు. ఈ నివేదిక ఈ రాజకీయ నేతల అభిప్రాయానికి బలంచేకూరుస్తున్నది

ఉభయ పక్షాలకూ ఆంగీకారయోగ్యమైన వ్యక్తిని అధ్యక్షస్థానానికి నిలబెట్టడం కోసమే నేటి సంప్రదింపులు సాగినట్లు తెలుస్తున్నది.

బీరూట్ పశ్చిమ ప్రాంతపు ఎర్రవాడల్లో రాజకీయ నాయకులంతా జట్లుజట్లుగా సమావేశాలు జరిపారు. జూలై 24 వ తేదీన పార్లమెంటు సభ్యులు కొత్త అధ్యక్షుని ఎన్నుకొనడంతో ఈ అంతఃకలహం అంతం కాగలదని ఆశిస్తున్నారు.

ఉత్తరప్రదేశ్ తూర్పు జిల్లాల్లో కాటుకం

ప్రజా సోషలిస్టు నాయకుల ప్రకటన

లక్నో, జూలై 6

ఉత్తర ప్రదేశ్‌లోని తూర్పు జిల్లాలలో కాటుకల్లు, పన్నుల భారంవల్లా రైతులు యనుయాతనలు పడుతున్నారని అయిదురోజులపాటు ఆ ప్రాంతాలలో పర్యటించి వచ్చిన ప్రజాసోషలిస్టు నాయకులు నేడొక ప్రకటన చేశారు.

శ్రీ అశోక్ మెహతా, ఎస్. జి. గోనే, గంగా శరణసిన్హా, ముకుట్ బిహారీలాల్, త్రిలోకసింగ్ కలిసి చేసిన ప్రకటనలో ఇలా వుంది.

గ్రామాలలో నిండిగుండెలేవు. ఇంటిలు వెలవెలగా మారుతున్నాయి. చేలుబడి అట్టలుకట్టిన చెట్లపుక్కుదిని నోటికి మన్నుకోసుకు తింటున్న స్త్రీలను, శిశువులను చూశాం. కాకిడిపోలముంగు మ్యాలలో గంటల కొద్దీ నిలిచిన వారాలు మంటకి కొద్దిపాటి తేమను కూడా నోరుకడంలేదు. తిండికొరతవల్ల అనేక రోగాలు వస్తున్నాయని డాక్టర్లు చెప్పుతున్నారు. ఘోరాలు అమ్మకాలు ముమ్మరంగా సాగుతున్నాయని లాయర్లు చెప్పుతున్నారు.

శిస్తులు బలవంతంగా వసూలు చేస్తున్నతీరు తాలూకూడా మాకు తెలియవచ్చాయి.

అధికారులు పన్నులు వసూలు చేయడంకోసం తిన్నూలు, అక్కట్లు పస్తులు సాగించిన ఉదంతాలను చెప్పడానికి రైతులు తిండిపదార్థాలుగా వచ్చారు. వారు చెప్పినవన్నీ అక్షరాలా నిజం అని గ్రామస్తులంతా సాక్ష్యం పలికారు.

అందుకని ప్రభుత్వం వెంటనే ఆ ప్రాంతాలలో సమగ్ర కార్యక్రమానికి పూనుకోవాలి.

శిస్తులలో కొంతభాగాని, పూర్తిగాని రిమిషన్ యిప్పించాలి. బకాయిలు రద్దుచేయాలి. అభివృద్ధిపన్నులను త్వరగా అమలుజరపాలి.

ఈప్రాంతం అభివృద్ధికి సమగ్ర విచారణ జరిపించి పథకాలు చేయించాలి.

బహిరంగసభలో శ్రీ గోరే ప్రసంగం

ప్రజాసోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. జి. గోరే నేడిక్కడ బహిరంగసభలో యు. పి. తూర్పు జిల్లాల దుర్భర స్థితిని వివరిస్తూ ప్రసంగించారు. తమ ప్రస్తుత పర్యటన సందర్భంలో రైతులను, పస్తులను, డాక్టర్లను, లాయర్లను, ఉపాధ్యాయులను, కాపట పత్రికలను ఎందరినో కలసి కొన్నమన్నారు అంతా అక్కడి దుర్భర పరిస్థితులను హృదయ విదారకంగా గడ్డించి చెప్పారన్నారు.

సింగరేణి బొగ్గుగనులను జాతీయం చేయడానికి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ 10 వ తేదీన కొత్తగూడెం వచ్చారు.

విళంబినామ సంవత్సర
చాంద్రమాన ఆషాఢమాసం
బహుళ సప్తమి ఉ॥ 3 - 18
ఉ॥ భాద్ర సా॥ 4 - 19

విశాలాంధ్ర

మంగళవారం - 8-7-58

శకమాన ఆషాఢం 17-1880

అధికాహారోత్పత్తి

మనదివ్యావసాయిక దేశం. అయినా వ్యవసాయోత్పత్తిలో అన్ని దేశాల్లోకీ మనం వెనకబడిఉన్నాం. అనేకమైన మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం జరిగినా ఇప్పటికీ నదీజలాలను మనం 10 శాతం వరకే వినియోగించుకుంటున్నాము. మిగతా 90 శాతం సముద్రాల పాలవుతున్నది. గత పది పదహేను సంవత్సరాల కాలంలో 1200 కోట్ల రూపాయల కిమ్మతుగల ఆహారాన్ని మనం దిగుమతి చేసుకోవలసి వచ్చింది.

ఈ విషయాలన్నింటినీ ప్రాంతీయ మైనర్ ఇరిగేషన్ మహాసభను ప్రారంభిస్తూ హైద్రాబాద్‌లో కేంద్రఆహార శాఖా మంత్రి శ్రీ జె యిన్ విదితం చేశారు.

జనాభా పెరుగుతున్నది. నిరమైన అధికోత్పత్తిని మాత్రం దేశం సాధించలేకపోతున్నది. ఈ యేటి పంట 4 సంవత్సరాల నాటి ఎంటకంటే తగ్గవచ్చని ప్రభుత్వ అంచనాలే తెలుపుతున్నాయి అరలే కొరతగా నున్న విదేశ మారకంనుండి దాదాపు 100 కోట్ల రూపాయల ఆహారాన్ని ఈవేడు దిగుమతి చేసుకోవలసిన స్థితిలోనే వున్నాం.

ఈ దుస్థితినుండి మనదేశం బయటపడాలి మానవశక్తికి హద్దుల్లేవు తగిన ప్రోత్సాహం వుంటే ఆ శక్తికి అసాధ్యాలంటూ వుండవు. ప్రభుత్వం చేసే ప్రణాళికలు, నిర్మించే ప్రాజెక్టులు సరైన మార్గంలో నాగితే వాటిపని తోడుచేసుకొని మానవశక్తి ఎంతైనా పురోగమించగలదు. మన వ్యవసాయోత్పత్తిని పెంచడంలోనూ, ఆహారం విషయంలో స్వయం సమృద్ధిని సాధించడంలోనూ కృతకృత్యులం కాగలం.

అవసరమైన ఉత్సాహాన్ని ప్రజలెంతకృషిచేయగలరో సాధించగలరో నేటి సవ్వైనా రైతాంగం నిరూపిస్తున్నది. ఈ సంవత్సరం చైనాలో 6 మహాప్రాంతాల్లోనూ సహకారక్షేత్రాల్లోనున్న 50 కోట్ల రైతాంగం నీటివసర్ల నభివృద్ధి చేసుకునందుకు 9 శతకోట్ల ఘనపుటడుగుల మట్టి త్రవ్వారు. ఈ మట్టితో గజం ఎత్తున, గజం వెడల్పున భూమిచుట్టూ 625 చుట్లు తిరిగే గోడకట్టవచ్చు.

సాధారణంగా కేంద్రంలోగాని, రాష్ట్రాల్లోగాని కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరించే విధానాలు, పద్ధతులు ప్రజల్లో ఉత్సాహాన్ని రేకెత్తించడం లేదు. దున్నుకునేవారికి భూమి దక్కుతుందనీ, కష్టించి పనిచేసే వారికి ఫలితం గిడుతుందనీ ఆశ జనించడం లేదు. ఆంధ్ర ప్రభుత్వం స్థితి యీ సందర్భంలో మరింత ఆధ్వాన్నంగా వున్నది. ప్రణాళిక సూచనలు కౌలుదారులకైనా కౌలుదారులకు, భూ సంస్కరణలు అమలు జరుపుదామనే ఉద్దేశ్యమే ఆంధ్ర ప్రభుత్వంలో లోపించింది.

మనం నిర్మించుకుంటున్న ప్రాజెక్టులు సైతం సాంకేతిక లోపాలవల్ల సకాలంలో అనుకున్న ఫలితాలివ్వడంలేదు ఆనకట్టలు, రిజర్వాయర్లూ తయారు చేసుకున్నా అనుకూలమైన కాలవలు కొట్టనందున త్రవ్వకపోవడంచేత పొలం సాగులోకి రావడంలేదు. ఇవన్నీ జరిగినవోట ప్రజకు అవసరమైనఅవ్వాయితరు ప్రోత్సాహం లేక నీరు వృథాపోతున్న ఉదాహరణలూ వున్నాయి.

దేశం మొత్తం మీద 85 లక్షల యకరాల అదనపు సాగుకు ప్రాజెక్టులు ఇంతవరకూ నిర్మిస్తే వాటిక్రింద అదనంగా సాగవుతున్నది 40 లక్షల యకరాలు మాత్రమే. కె. సి. కెనాల్‌ను 4 కోట్లు ఖర్చుపెట్టి బాగుచేసిన విమ్మట 2 లక్షల యకరాలు అదనంగా సాగులోకి వస్తుందని ఆశిస్తే యిప్పటి వరకూ పదివేల యకరాలకు లోపే అదనంగా ఆయకట్టులో చేరింది. తుంగభద్ర కాలవలో నీరు ప్రవహిస్తోంది. కాని భూస్వామ్య విధానాన్ని అలాగే వుంచినందున అచ్చటి ప్రజలు ఉత్సాహపడి ముందుకు వచ్చి సాగుచేయడం లేదు.

దీనికితోడు రాజులసామ్రాళ్ళపాలన్నట్లు నేడు ప్రజల సొమ్ము పరాన్న భుక్కుల పాలవుతోంది ఎన్ని ప్రాజెక్టుల్లో ఎంత దుబారా, లంచగొండితనం కేంద్ర స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ గూడా పెచ్చరిల్లుతున్నదో యీ మధ్య అంచనాలసంఘాల నివేదికలు వెల్లడించాయి.

వీటన్నిటికీతోడు కొన్ని సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు వేసుకున్న పథకాలను గూడా కేంద్రం నీళ్ళుగార్చుతున్నది. తుంగభద్ర ఎగువ కాలవ నిర్మాణానికి అనుమతి నివ్వకపోవడం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నాక్కేత్రాయిని నిర్మించడానికి పూనుకోకపోవడం మొదలైన ఉదాహరణలెన్నో వున్నాయి.

ఇలాంటి లోపాలను సాధ్యమైనంత త్వరలో అంతంచేస్తే మన ప్రణాళికలు జయప్రదం అవుతాయి అధికాహారోత్పత్తికి ఎంతైనా ప్రోద్బలం కలుగుతుంది. ఈ సందర్భంలో కేంద్ర ఆహారశాఖామంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జెయిన్‌కి ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘ ప్రతినిధి వర్గంవారు మంచి సూచనలిచ్చారు

ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల సందర్భంలో స్థానిక రైతాంగం చొరవను పెంపొందించేటట్లు ఇరిగేషన్ సభలు సలహా సంఘాలు ఏర్పడాలనేది ఈ సూచనలలో ఒకటి.

ఆహారశాఖామంత్రి కేవలం మహాసభలతో సంతృప్తిచెందక అధికాహారోత్పత్తికి అవసరమైన చర్యలన్నింటినీ తీసుకునేందుకు తోడ్పడతారని ఆశిస్తున్నాం.

వంశధారప్రాజెక్టు మహాసభ వాయిదా

శ్రీకాకుళం, జూలై 6

వంశధారప్రాజెక్టు మహాసభ అనివార్యకారణాలవల్ల వాయిదా పడింది. ప్రాజెక్టు మహాసభ ఆహ్వాన సంఘంవారు తెలియజేస్తున్నారు. మహాసభ ఎప్పుడు జరిగేది త్వరలో తెలియజేస్తామని వ్రాస్తున్నారు.

యుగోస్లావ్ నాయకుల ధోరణి ప్రమాదకరం

ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ఐదిత్ హెచ్చరిక

కార్లోవ్‌వారీ (జెకోస్లావేకియా), జూన్ 27

యుగోస్లావియా నాయకులు ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా, సోషలిస్టు దేశాలనుండి మాత్రమే గాక జాతీయ స్వాతంత్ర్యం కొరకు పోరాడుతున్న దేశాలనుండి కూడా యుగోస్లావియా వేరుపడిపోయే ప్రమాదమున్నదని, ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ఐదిత్ ఇక్కడ ఒకసభలో ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ ఐదిత్ తన ప్రసంగంలో ఇలా అన్నారు:

"ఇండోనేషియా కమ్యూనిస్టు పార్టీ, సోవియట్ పార్టీ 20వ మహాసభ నిర్ణయాలను, మాస్కోలోసమావేశమైన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలు ఏప్రిల్ 1958 లో చేసిన ప్రకటనలను పూర్తిగా బలపరుస్తున్నది. యుగోస్లావియా పార్టీ నాయకులు నేడు అనుసరిస్తున్న రివిజనిస్టు పోకడను వ్యతిరేకిస్తున్నది.

"ఇటీవల యుగోస్లావ్ పార్టీ మహాసభ జరిగినపుడు మేం దట్లో మేము సౌహార్ద ప్రతినిధులను పంపాలని అనుకున్నాము. విమ్మట యుగోస్లావియా పార్టీ ప్రకటించిన ముసాయిదా కార్యక్రమాన్ని చూశాము. అది చూసినమీదట సౌహార్ద ప్రతినిధులను పంపడం అనవసరమని, ప్రేక్షకులను పంపితే చాలునని నిర్ణయించాం. ప్రేక్షకులు తిరిగివచ్చినమీదట తెలియజేసిన సమాచారంకూడా మా నిర్ణయం సరియైనదేనని రుజువుచేసింది.

"యుగోస్లావియా నాయకులతో మాకు వ్యక్తిగతంగా ఎట్టి శత్రుత్వమూలేదు. వారి అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవాలనే ఉద్దేశములేదు. కాని ప్రపంచ కమ్యూనిస్టుఉద్యమవిరుద్ధతను చీల్చటానికి వారు చేసే యత్నాలను మాత్రం యితర కమ్యూనిస్టు పార్టీలవలెనే మేముకూడా తీవ్రంగా ఖండిస్తున్నాం" అని ఐదిత్ అన్నారు.

శ్రీ ఐదిత్ తన ప్రసంగం కొనసాగిస్తూ ఇంకా ఇలా అన్నారు: "యుగోస్లావ్ విధానం ప్రపంచ సోషలిస్టు ఉద్యమాన్ని మాత్రమే కాక, ప్రపంచ శాంతి ఉద్యమంగా జాతీయ స్వాతంత్రంకొరకు సాగుతున్న పోరాటాన్ని కూడా బలహీనపరుస్తుంది.

"రివిజనిజాన్ని గురించి సిద్ధాంత పరిశీలన నేను చేయబోవటం లేదు కాని ఇండోనేషియాలోని అభివృద్ధి నిరోధకులకు, యుగోస్లావ్ రివిజనిస్టులకు గల కొన్ని పోకడలను మాత్రం చెప్పదలచుకున్నాను.

"ఇండోనేషియాలో మితవాద సోషలిస్టులు, తదితర అభివృద్ధి నిరోధకులు ఒకవాదన చేస్తున్నారు. ప్రభుత్వరంగం విస్తరించటంతో పెట్టుబడిదారీ విధానం దెబ్బకు స్వయాపహే మారిపోయిందని, గుత్త పెట్టుబడిదారీ లక్షణం యిప్పుడు లేదని, 'ప్రజల పెట్టుబడిదారీ విధానం' ఆవిర్భవిస్తున్నదని వారు అంటున్నారు. కనుక విదేశీ పెట్టుబడిని ఇతోధికంగా ఆహ్వానించినా ప్రమాదంలేదని వాదిస్తున్నారు. ఈ వాదన పూర్తిగా పొరపాటు.

"పెట్టుబడిదారీ విధానం ఫలితంగానే ఇండోనేషియా ప్రజలు నానా బాధలు అనుభవించారు. విదేశీపెట్టుబడులు తెరిగినకొద్దీ ఇండోనేషియా వ్యవసాయిత్ర విధానం కుంచించుకుపోయేప్రమాదం ఉన్నది. ఇటీవలనే అమెరికా ప్రోత్సాహంతో ఇండోనేషియాలో అభివృద్ధినిరోధక కుట్ర జరిగిన విషయం అందరికీ తెలుసు. ఇలాంటి పెట్టుబడిదారీ విధానం సోషలిజంలోకి క్రమంగా పరివర్తన చెందుతుందనటం పూర్తిగా అసంగతం.

గుత్త పెట్టుబడిదారీ విధాన ప్రమాదం

"గుత్త పెట్టుబడిదారీ విధానం జాతీయస్వాతంత్ర్యానికి భంగకరమని కమ్యూనిస్టులు మాత్రమే కాదు కమ్యూనిస్టేతరులు కూడా గుర్తిస్తున్నారు. ఈ విషయంలో యుగోస్లావ్ పార్టీవైఖరి ఇండోనేషియాలో అభివృద్ధి నిరోధకుల ధోరణికి సన్నిహితంగావుంది" అని ఐదిత్ స్పష్టంచేశారు.

"అమెరికాలాంటి దేశాలలో కార్మికవర్గ పార్టీ లేకుండానే కార్మికవర్గం అధికారంలోకి రాగలదని యుగోస్లావ్ పార్టీ భావిస్తున్నది. ఈమధ్యకాలంలోని కార్మిక వర్గాన్ని నిరాయుధం చేస్తుంది. గుత్త పెట్టుబడిదారులకు సంతృప్తి కలిగిస్తుంది.

"ఇండోనేషియాలో ఫాసిస్టుశక్తులు మాత్రమే కమ్యూనిస్టుపార్టీని రద్దుచేయాలని కోరుతున్నారు. సోకర్నో అధ్యక్షులు లాంటి వారు, తదితరులు కమ్యూనిస్టు పార్టీ నవ ఇండోనేషియా నిర్మాణంలో తన పాత్రను నిర్వర్తించాలని స్పష్టంగా చెప్పుతున్నారు." అని ఐదిత్ అన్నారు.

ఐదిత్ తన ప్రసంగాన్ని ముగిస్తూ ఇలా అన్నారు:

"యుగోస్లావ్ విధానాలలో అన్నిటికంటె అభ్యంతర కరమైన విషయం ఒకటి ఉంది. సామ్రాజ్యవాద దేశాల విదేశాంగ విధానాన్నీ, సోషలిస్టు దేశాల పైదేశక నీతినీ ఒకే గాటినగట్టి వారు మాట్లాడుతున్నారు. కమ్యూనిస్టులమని చెప్పుకునేవారు పెట్టుబడిదారీ విధానానికి, సోషలిజానికి గల తేడాను, పెట్టుబడిదారీ విదేశాంగ విధానానికీ, సోషలిస్టు విదేశాంగ విధానానికి గల తేడాను గుర్తించలేక పోవటం నిజంగా విషాదకరం. కమ్యూనిస్టులు కానివారుకూడా అనేకమంది ఈ తేడాను గమనిస్తున్నారు. ఇటీవల ఇండోనేషియాపై అమెరికా పెద్దఎత్తున దోక్యం చేసుకునే ప్రమాదం ఏర్పడినపుడు, సోషలిస్టుదేశాలు అందరికంటే ముందుగా ఇండోనేషియాను పూర్తిగా బలపరచిన విషయం ప్రతి ఇండోనేషియాపౌరుడు గుర్తిస్తున్నాడు.

సామ్రాజ్యవాదుల యుద్ధ సన్నాహాలు

"అమెరికన్ సామ్రాజ్యవాదులు యుద్ధసన్నాహాలను తీవ్రతరం చేస్తున్నారు. సోషలిస్టు దేశాలు తదితర శాంతిప్రియ దేశాలు యుద్ధ ప్రమాదాన్ని నివారించటానికి తీవ్ర కృషి చేస్తున్నాయి. యుగోస్లావియా ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా సోషలిస్టు దేశాలనుండి మాత్రమే గాక, జాతీయ స్వాతంత్ర్యం కొరకు పోరాడుతున్న ప్రజలనుండి, ప్రపంచ శాంతి ఉద్యమం నుండి కూడా తేరుపడిపోయే ప్రమాదమున్నదని నేను తిరిగి హెచ్చరిస్తున్నాను.

"కనుక, పిడివాదం, ఒంటెత్తు పోకడలను ఎదిరించ దంతోపాటు, రివిజనిజాన్ని ఎదిరించడం కూడా కమ్యూనిస్టు పార్టీలకు నేడు ప్రధాన కర్తవ్యమై యున్నది.

"రెండవ అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రతిపాదించిన రివిజనిస్టుభావజాలిని లెనిన్ గట్టిగా ప్రతిఘటించడం ద్వారానే ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం ఈనాడింతగా బలపడ్డది అలాగే ఆధునిక రివిజనిస్టుపోకడను కూడా మనం గట్టిగా వ్యతిరేకించవలసి ఉంటుంది" అని ఐదిత్ తన ప్రసంగం ముగించారు.

కృష్ణాజిల్లాలో బస్ రవాణా జాతీయకరణ

పూర్తిచేసే విషయం రోడ్డురవాణా కార్పొరేషన్ నిర్ణయించాలని ముఖ్యమంత్రి సమాధానం

హైద్రాబాద్, జూలై 5

బస్‌రవాణాను ఎలాగైనా జాతీయం చేస్తారనే దృష్టితో కృష్ణాజిల్లాలో బస్సు యజమానులు బస్సులను సరిగ్గా నడపటంలేదనీ, అందుచేత ఈ జిల్లాలో బస్ మార్గాలన్నింటినీ ఎప్పుడు ప్రభుత్వం స్వాధీనపరచుకుంటుందని, శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు నిన్న శాసనసభలో అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సమాధానం యిస్తూ ఆ విషయం రోడ్డు రవాణా కార్పొరేషన్ నిర్ణయించాలన్నారు.

విజయవాడ - గుంటూరు, మార్గాలన్నింటిని జాతీయం చేసినప్పుడు విజయవాడ-పెదపాలెం బస్‌రూట్‌ను తిరిగి ప్రైవేటు యజమానికి ఎందుకు ఇచ్చారని అడిగిన ప్రశ్నకుకూడా ముఖ్యమంత్రి నేరుగా సమాధానం ఇవ్వలేదు.

బస్సులు ఆగేచోట సామానులు ఎత్తడానికి, దింపడానికి పోర్టర్లు ఉండటంలేదనీ. ఇది ప్రయాణీకులకు చాలా యిబ్బందికరంగా ఉంటున్నదనీ శ్రీ పేటబాపయ్య తెలియజేయగా దానికి సరియైన సమాధానం చెప్పక తెలంగాణాలో ప్రభుత్వ యాజమాన్యాన బస్ రవాణా జయప్రదంగా నడుస్తున్నప్పుడు ఆంధ్రలో మాత్రం యిబ్బందులు ఎందుకు రావాలి అని ముఖ్యమంత్రి అన్నారు.

బస్సు స్టాండులు

దేవరకొండ, సూర్యాపేటల్లో బస్ ప్రయాణీకుల నిమిత్తం విశాలమైన భవనాలను నిర్మించే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని శ్రీ ధర్మభిక్షం అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు.

జాతీయాభివృద్ధిసమితి నిర్ణయాలను మన రాష్ట్రానికి అన్వయించే విషయం గురించి శ్రీ కాశిరెడ్డి అడిగిన ప్రశ్నకు ప్రణాళిక శాఖా మంత్రి శ్రీ వి. వి. రాజాగారు సమాధానం యిస్తూ వ్యవసాయానికి, మైనర్ ఇరిగేషన్ పనులకు కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతంలో కేటాయించిన ధనం పంటకాలువల త్రవ్వకానికి, అందుకు సంబంధించిన వ్యవసాయ కార్యక్రమాలకు వినియోగించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

ఇటువంటి పంటకాలువలను స్థానిక ప్రజలు శ్రమదానం సహాయంతో నిర్మించాలని మంత్రి తెలిపారు. ప్రాజెక్టుప్రాంతాలకు వెలుపల త్రవ్వవలసిన పంటకాలువలకు రాష్ట్రప్రభుత్వం వ్యయం చేయాలి. అందులకైన ఖర్చులు కాయి కాలమీద ఆ ప్రాంతీయులనుండి వసూలుచేయాలన్నారు. ఇటువంటి పీటకాలువలు ఏర్పడేట్లు పంచాయితీలు శ్రద్ధవహించాలన్నారు.

ఆయకట్టు పెంచడానికి ప్రాజెక్టు అధికారులకు భూమి లభించకపోతే నిర్బంధంగా కౌలుకు తీసుకొనే అధికారం ఉండాలని జాతీయాభివృద్ధి సమితి మరొక నిర్ణయం చేసిందని మంత్రి తెలిపారు.

చిన్న సహకార సంఘాలను బలపరచడానికి, పునర్నిర్మించడానికి తగుశ్రద్ధవహించాలనికూడా నిర్ణయం చేసినట్లు తెలిపారు.

పరీక్షా ఫలితాల నిలుపుదల

నందిగామ హైస్కూలు ఎస్. ఎస్. ఎల్. సి. ఫలితాలను నిలిపి ఉంచిన విషయమై శ్రీ పిల్లలమర్రి అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి సమాధానం యిస్తూ అక్కడి పరీక్షలలో విద్యార్థులు, పరీక్షాధికారులు అక్రమ పద్ధతులు అవలంబించారనీ, అందుచేత పరీక్షా ఫలితాలు నిలుపుదల చేయబడినవనీ మంత్రి తెలిపారు. ఏమైనప్పటికీ పరీక్షా ఫలితాలను ఈ నెల 15 వ తేదీనాటికి ప్రకటిస్తారని అన్నారు.

తణుకులోని ఆంధ్ర పంచదార ఫ్యాక్టరీ ఇరకవరం, కొరిటేరు

రాజీకోసం పశ్చిమ రాజ్యాల ఆదుర్దా

వీరట్, జూలై 6

అబదాన్ ప్రభుత్వానికీ, ప్రతిపక్షానికీ రాజీ కుదర్చకపోతే ఈ అంతర్యుద్ధం చాలకాలం సాగుతుందని పశ్చిమ రాజ్యాలవారు ఆందోళన పడుతున్నారు. ఈ రెండుపక్షాలకూ రాజీ కుదిర్చే ప్రయత్నాలను ప్రారంభించారు.

కామిలి చామూన్ స్థానంలో కొత్త అధ్యక్షుని ఎన్నుకోవడం కోసం ప్రతినిధుల సభ ఈ నెల 24 వ తేదీన సమావేశ మవుతుంది. ఈ విషయంలో ఒక అంగీకారం కుదరడం ముఖ్యం అని ఇక్కడ పశ్చిమ రాజ్యాలవారు, ఇతరరాజకీయ వర్గాలవారూ భావిస్తున్నారు. ఉభయ పక్షాలవారికీ రాజీకుదర్చడానికి ప్రయత్నాలు కూడా జరుపుతున్నారు.

అబదాన్‌లో ఐక్యఅరబ్బు రిపబ్లిక్ జోక్యంలేదని ఐరాస పరిశీలకసంఘం వారు ప్రకటించిన నివేదికనుగురించి ఆలోచించేందుకు లెబనాన్ మంత్రివర్గం నేడు సమావేశయింది. ఈ సమస్యను తిరిగి భద్రతాసంఘం ఎదుట పెట్టాలా వద్దా అన్నవిషయం చర్చకు వచ్చిందనీ, ఈ విషయమై తీవ్రమైన అభిప్రాయభేదాలు వచ్చాయనీ తెలుస్తుంది. ప్రభుత్వం తన స్థిరాయిదుల్లో కొంత అతిగా పోవడం వల్లనే ఇలా అయిందని మంత్రుల్లో కొందరు తీవ్రంగా విమర్శించారట.

గ్రామాలనుండి తీసుకొని వచ్చిన చెరుకు తీసుకోకుండా ఎందుకు తిరస్కరించిందని శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు అడిగిన ప్రశ్నకు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సమాధానంయిస్తూ ముందు వచ్చినవారి సరుకును ముందు తీసుకునే పద్ధతిపై ఈ విధంగా తిరస్కరించడం జరిగిందన్నారు.

ఇందుపై వచ్చిన అనుబంధ ప్రశ్నకు సమాధానం యిస్తూ ఇందులో దూరం దగ్గర గ్రామాల ప్రసక్తి లేదన్నారు.

కొన్ని సందర్భాలలో రైతులు బెల్లంధరలు ఎక్కువగా ఉన్నప్పుడు ఫ్యాక్టరీకి చెరుకు తోలకుండా బెల్లం ఆడుకున్న ఉదంతాలున్నాయని అన్నారు.

సిస్మా సూత్రం

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు అడిగిన మరో ప్రశ్నకు వ్యవసాయశాఖమంత్రి సమాధానంయిస్తూసిస్మా సూత్రాన్ని అమలు జేయడానికి కావలసిన చట్టాలను ఛేసే అధికారం యివ్వవలసిందిగా కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం వ్రాసిందని తెలియజేశారు

బ్లాక్ కమిటీలలో పోలీసు ఉద్యోగులకు స్థానం

ఇకముందు బ్లాక్ కమిటీలలో స్పెషల్ ఇనస్పెక్టర్లకు సభ్యత్వం యివ్వబడుతుందని ప్రణాళిక మంత్రి శ్రీ వి. బి. రాజు శ్రీ పేట బాపయ్యగారి ప్రశ్నకు సమాధానం యిస్తూ తెలిపారు. బ్లాక్ ఏరియాలో20పంచాయితీలుంటే బ్లాక్ కమిటీలలో ఆర్గురు సభ్యులు, 20 కి మించిన పంచాయితీలుంటే ఎనిమిది మంది సభ్యులు ఉంటారని మంత్రి తెలిపారు. పోలీసు సర్కిలులోపాటు ఫారెస్టు రేంజి ఆఫీసర్లు, కృషి పండితులు కూడా ఉంటారని తెలిపారు. పోలీసు ఉద్యోగులు ఉండవలసిన అవసరం ఏమిటని అడుగగా ఈ నూతన పరిస్థితులతో అభివృద్ధి ప్రణాళికల విషయంలో పోలీసులు కూడా సహకారం చేయగలరని అన్నారు.

పెదసందిపాడు ఎగువకాల్వ

60 లక్షల రూపాయలతో నిర్మించవలసిన పెదసందిపాడు ఎగువ కాల్వ పథకాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపించమని వారి ఆమోదం రావడంతోనే పని ప్రారంభించడానికి తగు చర్యలు తీసుకుంటామని శ్రీ మందపాటి నాగిరెడ్డిగారి ప్రశ్నకు ఇరిగేషన్ శాఖామంత్రి సమాధానం యిచ్చారు.

నైజాం నవాబు వద్దనున్న ఆయుధాల పరిమితి

రైఫిళ్ళు, తుపాకులు, రివాల్వర్లు మొదలైన ఆయుధాలు 186 లైసెన్సు లేకుండా నైజాం నవాబు ఉంచుకోడానికి చట్టరీత్యా అనుమతించబడిందనీ, దీనిని తగ్గించే ఆలోచన లేదని హోంశాఖామంత్రి శ్రీ రంగారెడ్డి ఒక ప్రశ్నకు జవాబుయిచ్చారు.

"ఆయుధాలుంచుకోవలసిన అంత భయం నైజాం నవాబుకు ఏమి వచ్చింది?" అని ఒక సభ్యుడు వేసిన ప్రశ్నకు స్పీకరు అభ్యంతరం తెలిపారు.

చిన్ననీటి పారుదల పథకాల నిర్వహణ

పంచాయితీలకు, సహకార సంఘాలకు యివ్వాలని దక్షిణప్రాంతీయసభసిఫార్సు

హైద్రాబాద్, జూలై 6

చిన్ననీటిపారుదల పథకాల నిర్వహణను పంచాయితీలకు, సహకార సంఘాలకు యివ్వాలని ఇక్కడ గత మూడు రోజులుగా జరుగుతున్న దక్షిణ ప్రాంతీయ చిన్ననీటి పారుదల మహాసభవారు సిఫార్సుచేశారు.

కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ సభకు అధ్యక్షత వహించారు. మైసూరు, కేరళ, ఆంధ్ర, మద్రాసు, బొంబాయిరాష్ట్రాలప్రతినిధులుసభకు వచ్చారు. కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి కమ్యూనిటీ ప్రాజెక్టు శాఖలలోను మంత్రులు, ప్రణాళిక సంఘం ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

ఈ అన్నిరాష్ట్రాలలోను వున్ననీటి పారుదల పథకాలను సభవారు సమీక్షించారు. ఇంతవరకు పూర్తి అయిన పథకాలను జాగ్రత్తగా నిర్వహించాలనీ, ఈ పథకాలవలన కల్గిన సాగుబడి సౌకర్యం ఎంత ఉన్నదో అంచనాకట్టాలనీ, ఈ పథకాలను పూర్తివినియోగంలోకి తెచ్చేటట్టు చూడాలనీ నిర్ణయించారు.

అధికాహారోత్పత్తికి అత్యంత శీఘ్రంగా తోడ్పడే సాధనాలు చిన్న నీటిపారుదల ప్రణాళికలేననీ అందుచేత ఈ పథకాలకు అత్యంత ప్రాముఖ్యత యివ్వాలనీ సభవారు నిర్ణయించారు.

చిన్ననీటి పారుదల సౌకర్యాలను కొనసాగించడానికి అభివృద్ధి చేయడానికి, ఈ పథకాలవలన అభివృద్ధి పొందుతున్న ప్రాంతాలవారిపై ప్రత్యేక సెస్సు విధించవచ్చునని సభవారు సూచించారు. దీనికితోడు రాష్ట్ర ప్రభుత్వాలు రెవెన్యూ బడ్జెట్ లనుండి సముచిత ధనాన్ని యివ్వవచ్చునని తెలిపారు.

ఆయాప్రాంతాలలోఉన్న స్థానిక సంస్థలు ఈ పథకాల నిర్వహణను కొనసాగించగలవని అక్కడి అధికారులు నిర్ణయిస్తే వీటిని పంచాయితీలకు, సహకార సంఘాలకు అప్పగించవచ్చునని సభవారు సిఫారసు చేశారు.

ఈ సంవత్సరం చిన్ననీటిపారుదల పథకాలకు కావలసిన ధనం గురించి ఆయా రాష్ట్ర బడ్జెట్లలో కేటాయించిన మొత్తాలతో సహా పరిశీలించారు. ఈ సంవత్సరానికి అదనంగా కనీసం రు. 3 కోట్లు కావలసి వుంటుందని అంచనావేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ మొత్తాన్ని మంజూరు చేయవలసి వుంటుందని తెలిపారు.

ప్రణాళిక సంఘం ఏర్పరచిన చిన్ననీటి పారుదల పథకాల పరిశీలన జట్టుకు నాయకుడుగావున్న శ్రీ ఎస్. వి. గాడ్గిల్ సభలో మాట్లాడుతూ అధికాహారోత్పత్తికి ఈ పథకాలు ఎంతో ముఖ్యమని చెప్పారు.

శ్రీ అజిత్‌ప్రసాద్‌జైన్ సభను ముగిస్తూ ఈ అయిదు రాష్ట్రాలలో అయిదేళ్ళలోను చెడిపోయిన 25 శాతం చెరువులను బాగుచేయించాలని అన్నారు.

ఆంధ్ర వ్యవసాయశాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది. ప్రతినిధులు మార్కాపురం చెరువును, పాతింటేరు బ్లాక్ ఏరియాలోని చెరువులను చూశారు.

ఉపగ్రహ నగరం

మాస్కో, జూలై 1

మాస్కోకు అవతలివారంలో ఒకటి ఉపగ్రహనగరం తయారవుతున్నది. ఇది 1968 నాటికి పూర్తిఅవుతుంది. మాస్కోకు ఉత్తరంగా 35 కిలోమీటర్ల దూరంలో వుంటుంది. 65 వేల జనాభాకు వసతివుంటుంది.

మాస్కోలోని జనసాంద్రతగల ప్రాంతాలనుంచి ఇక్కడికి జనం వెళతారు. అక్కడ గృహాలు పాఠశాలలు, ఫ్యాక్టరీలు అన్నీవుంటాయి. భవనాలు కార్మికులకోసమే యివ్వబడవు. ప్రతి యింటి చుట్టూ పచ్చిక తోటలుంటాయి. పారిశ్రామిక కేంద్రానికి జనావాసానికి మధ్య తోటలుంటాయి. దీన్ని మాస్కోలో ఒక పేటగా పరిగణిస్తారు.

ఇలాంటి చిన్న నగరాలను లెనిన్ గ్రాడ్, కీవ్, మున్నగు పెద్ద నగరాల సరసన నిర్మిస్తారు.

కార్మికరంగంలో ఏర్పడినవైరుధ్యాలు

సోషలిస్టుపార్టీ జాతీయ కమిటీ తీర్మానం

హైద్రాబాద్, జూలై 6

గత మూడు రోజులుగా ఇక్కడ జరుగుతున్న సోషలిస్టుపార్టీ జాతీయ కమిటీ సమావేశంలో కార్మిక రంగం గురించి చర్చించి ఒక తీర్మానం చేశారు.

ప్రస్తుత పరిస్థితుల్లో కొన్ని సర్వసాధారణ వైరుధ్యాలు ఏర్పడుతున్నాయని, ఈ వైరుధ్యాలు కండి కార్మికోద్యమాన్ని తప్పించాలని తీర్మానంలో తెలియజేశారు. 1957-58 లో జరిగిన ప్రధాన కార్మిక వివాదాలు తంతితపాలా, రైల్వే, పత్రికా రచయితలు, యితర కేంద్ర ప్రభుత్వోద్యోగులు, శాఖా కంపెనీ; ప్రిమియర్ ఆటోమొబైల్, తదితర కమ్మెపోరాటాలను పరిశీలించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈక్రింది వైరుధ్యాలు కన్పిస్తున్నాయని తీర్మానంలో పేర్కొన్నారు

(1) పెరుగుతున్న ధరలు, పెద్ద యెత్తున సాగుతున్న కార్మికుల తొలగింపులు, తక్కువ జీతాలు పొందుతున్న కార్మికవర్గ జీవన ప్రమాణాలు (2) మూతబడిపోతున్న అసమర్థతలు; ధనికులపై పన్నుల భారం తగ్గింపులు (3) కార్మికులలో నూతన చైతన్యం, పోరాటాలకు సంసిద్ధత (4) లేబర్ ట్రిబ్యునల్స్ విచారణ విధానంలో అవలంబించుతున్న విలంబం (5) కార్మిక వివాదాల విషయంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యం, ఆఖరి నిముషంలో నీళ్ళనీళ్ళు తుడుపుగా స్వల్పలోర్కుల అంగీకారం (6) ప్రభుత్వ అడుగుజాడల్లో జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మాటలలో సమ్మెబెదరంపులు చేతలలో కాపిటలిస్టు వైఖరిని కమ్యూనిస్టు పార్టీ జాయకత్వాన ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయత్వాన కార్మికసంఘ నాయకులు అవలంబించుతూండటం

ఉద్యమాన్ని ఈ వైరుధ్య పరిస్థితులనుండి తప్పించడానికి తమ కార్యకర్తలు ఈ దిగువచర్యలు తీసుకోవాలని సమావేశం సూచించింది

(1) పోరాటాలగురించి కుమ్మక్కు తీర్మానాలు చేయకూడదు. అవసరపడు బేరసారాలు కూడదు (2) ప్రధానమైన పోర్కులు: భేదాలలో శాతం హెచ్చింపు, నిర

రేడియో

బుధవారం జూలై 9

విజయవాడ (857.1 మీటర్లలో)

7-45 సంగీతశిక్షణ; మధ్యాహ్నము: 1-0 శాస్త్రీయ సంగీతము-టి.పి. సుబ్రహ్మణ్య పిళ్ళై: నాదస్వరం; 1-30 సుగమసంగీత్; 2-0 క్లాసిక్; 6-15 గ్రామస్థుల కార్యక్రమము-విశేషమేమిటి? యెంకిపాట, ఆంధ్రప్రదేశ్‌లో మేలిరకపు పశువులు (ప్రసంగము), 'మాకూ ఉన్నాయి స్వగతాలు' బ్యాంకింగ్ పద్ధతి, గ్రామీణ ప్రజలు ప్రసంగం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమము, పురాణ కాలక్షేపం-విళ్ళ వెంకటరత్నం - (మద్రాసు నుండి రిలే); 7-40 ఫిల్మ్ గీతాలు; 8-0 పీస్వా కారాయణరావు (నాటిక) రచన: కె. ఎస్. మూర్తి; 8-50 శాస్త్రీయ వాద్య సంగీతం - నికార్; 9-15 కె. రాజమణి; 10-0 వెహతా రాజారావు: వీణ;

హైద్రాబాద్ (405.4 మీటర్లలో)

ఉదయము: 7-0 (తె. వా.); 7-15 కె. రాజమణి - (విజయవాడ నుండి రిలే); 8-15 (హిం. వా.); 8-30 కర్ణాటక సంగీతము; 8-45 గ్రామసీమ - యెంకిపాట, ఆంధ్రప్రదేశ్‌లో మేలిరకపు పశువులు - ప్రసంగము, 'మాకూ ఉన్నాయి స్వగతాలు' బ్యాంకింగ్ పద్ధతి, గ్రామీణ ప్రజలు ప్రసంగం; 7-0 7-30 (మద్రాసునుండి రిలే); 7-45 9-30 కి. భువనేశ్వరి - రామానిన్నే హుసేని (ఆది) త్యాగరాజ, శ్రీకుబ్రహ్మణ్యాయ-కాంభోజి (రూపకం) దీక్షితర్, భజరేయహం సాధం - పీలు (ఆది) సదాశివ బ్రహ్మేంద్ర; 11-0 సమాప్తి.

మద్రాసు-బి (211.8 మీటర్లలో)

మధ్యాహ్నము: 12-0 కార్మికుల కార్యక్రమము; 1-0 గీతమాలిక; 1-40 గీతమంజరి; 2-0 ఆకాశవాణి కార్యక్రమం; 2-20 ఉ॥ పా॥ విద్యార్థులకు; 2-50 క్లాసిక్: (విజయవాడనుండి రిలే); 8-0 మా॥ పా॥ విద్యార్థులకు; సాయంత్రము: 7-30 సాహిత్య విధి: రామకృష్ణుని రచనాచమత్కృతి - ప్రసంగము; 8-0 విజయవాడనుండి రిలే; 9-25 గానలహరి - ఎమ్. ఎల్. వసంతకుమారి; 10-30 సమాప్తి

రోజువారి ధరలు

విజయవాడ, జూలై 7

శుక్రవారం ధరలు

బంగారం ధరలు		
మేలిమి బంగారం	రూ 107	8 0
రూపాయి	106	4 0
వరహాలు	72	12 0
కిండి 100 తులములకు	179	0 0
1 తులానికి	1	14 0
ధాన్యం ధరలు		
24 పౌండ్ల (కొత్తది)	రూ 18	0 0
కంకిపన్నాలు	26	0 0
12 పౌండ్లు	25	8 0
అక్కర్లు	25	4 0
తూలు	24	8 0
కొలాసులు	24	8 0
బియ్యం ధరలు		
24 పౌండ్లు (కొత్తది)	రూ. 69	0 0
కంకిపన్నాలు	61	0 0
12 పౌండ్లు	59	0 0
అక్కర్లు	57	0 0
తూలు	56	8 0
కొలాసులు	56	8 0
అపరూప ధరలు		
మినపపప్పు 240 పౌ॥	49	8 0
కందిపప్పు 42 0 0	47	0 0
పల్లీపప్పులు (మాగాణి)	66	0 0
పచ్చిపప్పులు 280 పౌ॥	70	0 0
పచ్చిపప్పులు (పెట్టిది)	65	8 0
శనగలు (తేళ్ళపాలి)	45	0 0
,, (పంజాబు)	88	0 0
ధనియాలు (26పౌండ్లు)	24	0 0
ఉలవలు	42	8 0
ఆముదాలు	45	8 0
బంచదార (ఉయ్యూరు)	104	8 0
కొబ్బరినూనె డబ్బా	88	12 0
కిల్లలి కుణుగు	9	0 0
బెల్లం ,, 8-10-0	6	0 0
మిర్చి ,, 14-0-0	19	0 0
నీరుల్లి	2	2 0
తింతపండు ,, 4-4-0	5	6 0
నువ్వులనూనె ,,	88	0 0
తేనెతుట్టెపప్పు 177 పౌ		
జడ్డయ్యపేట	66	8 0
కోదాడు	68	0 0
నూనె కుణుగు	16	11 0
,, కేన్ 160 పౌనులు	20	4 0

సెంటుకు భూమిశిస్తు 2 నయా పైసలకు మించరాదు

వ్యవసాయాదాయంపై పన్ను విధించాలని అనంతరామన్ కమిటీకి రైతుసంఘసూచన

హైద్రాబాద్, జూలై 1

భూమిశిస్తు సంస్కరణకై ఆంధ్రప్రభుత్వం నియమించిన అనంతరామన్ కమిటీకి ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘం తరఫున మెమొరాండం ఇచ్చారు. దానిలో భూమిశిస్తు విధానానికి సంబంధించిన భాగాన్ని ప్రకటిస్తున్నాం.

ప్రస్తుతం ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాలలో విభిన్నంగా వున్న భూమి శిస్తు విధానాలను మార్చి జేసి రాష్ట్ర మంతటా ఒకే విధమైన శిస్తు విధానాన్ని త్వరగా ప్రవేశ పెట్టడం ఎంతేని అవసరం.

జమీందార్ల, యీనాందార్ల, జాగీరుదార్లనుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ప్రాంతాలలో అటు ఆంధ్ర ప్రాంతములోనూ, ఇటు తెలంగాణా ప్రాంతములోనూ సర్వే సెటిల్ మెంటులు జరగాల్సి వున్నాయి. ఇక సెటిల్ మెంటు కార్యక్రమం ఇప్పటికి బహుశా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న విస్తీర్ణంలో మూడవ భాగంలో కూడ కాలేదేమో?

తెలంగాణాప్రాంతములోని జాగీరు ప్రాంతాలలో సర్వే సెటిల్ మెంటు కార్యక్రమం పెద్దగా జరగలేదనే చెప్పాలి. యీనాటికి రైతాంగము హెచ్చు శిస్తులను చెల్లిస్తూనే ఉన్నది.

ఇక రైత్వారీ ప్రాంతాలలో కూడ సెటిల్ మెంట్లుజరిగిన కాలాన్ని బట్టి వివిధ రేట్లు అమలులో వున్నాయి. దాదాపు ఒకే రకమైన భూములకు, వివిధ జిల్లాలలో వివిధరేట్లు అమలులో వున్నాయి. అందువల్ల తెలంగాణా ప్రాంతంలోని వివిధ జిల్లాల్లో అమలులో నున్న శిస్తురేట్లలోనూ తేడాలున్నాయి. ఆంధ్రప్రాంతములోనూ అంతే.

రైతాంగంపై పన్నుభారం

ఆంధ్ర ప్రదేశ్‌లోని రైతాంగముపై గత 8 ఏండ్లలోనూ, పన్నుభారాన్ని బాగా పెంచడం జరిగింది. ప్రస్తుతం రైతునుండి వివిధచట్టాల ప్రకారం వివిధరకాల పన్నులు వసూలు చేయబడుతున్నాయి.

ఇందువల్ల భూమి శిస్తు, నీటి తీరువా వసూళ్ళు మొత్తం మీద చూచినప్పుడు నూటికి 80 వంతుల వరకు పెరిగింది. అందువల్లనే ఆంధ్రప్రదేశ్‌లో భూమిశిస్తు ద్వారా 11 కోట్ల వరకు వసూలు అవుతోంది. యీ పన్నులకు తోడుగా ప్రభుత్వం విధించిన అమ్మకం పన్ను, కొనుగోలు పన్నులు కూడా రైతాంగంపై ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పడుతూనే వున్నాయి. చెరుకు పండించి, బెల్లం ఉత్పత్తి చేసిన రైతు తన బెల్లాన్ని వ్యాపారస్తునికి అమ్ముకొంటే నూటికి రూ 3/- అమ్మకంపన్ను వసూలు చేస్తున్నారు. చెరుకుకేసి బెల్లం చేసిన యూ 1 కి 70, 80 రూపాయల పన్ను చెల్లించవలసి వస్తోంది.

ప్రస్తుత భూమిశిస్తు పద్ధతి అశాస్త్రీయమైనది

ప్రస్తుతం విధించబడుతున్న భూమిశిస్తు అశాస్త్రీయంగానూ, అభివృద్ధి నిరోధకంగానూ ఉన్నదని యీ సమస్యను పరిశీలించిన ప్రతి ఒక్క కమిటీ అంగీకరించింది. తాహతునుబట్టి పన్ను విధించబడాలనేది పన్నువిధింపు సూత్రాలలో ముఖ్యమైనది. కాని నేటి భూమిశిస్తు విధానం ఆ సూత్రాన్ని పాటించడం లేదు.

భూమిశిస్తును గురించి వివిధ కమిటీల అభిప్రాయాలు

భూమి శిస్తును పరిశీలించిన ప్రతి కమిటీ కూడ చిన్న భూకమతాలపై తక్కువ పన్ను వుండాలని, పెద్ద భూకమతాలపై ఎక్కువ పన్ను రేటు వుండాలని సూచనలు చేశాయి. ఇతర ఆదాయాలవలెనే వ్యవసాయాదాయంపైన కూడ ఆదాయం పన్ను వేయడమే శాస్త్రీయంగా ఉంటుందని సిద్ధాంతరీత్యా అన్ని కమిటీలు అంగీకరించాయి. కాని, ఆచరణలో చిక్కులు వస్తాయని కొన్ని కమిటీలు, భూమి శిస్తు పద్ధుక్రింద నేడు వచ్చే ఆదాయం తగ్గిపోతుందని కొన్ని కమిటీలు అభిప్రాయాన్ని వెలిబుచ్చాయి. అందువల్ల కొన్నిమార్పులతో రైత్వారీ సెటిల్ మెంటు పద్ధతి అమలు జరపడమే మంచిదనే అభిప్రాయానికి రావడం జరిగింది.

నేషనల్ ప్లానింగ్ కమిటీ ఇలా తీర్మానించింది. "ప్రస్తుత భూమిశిస్తు ప్రాతిపదిక మారాలి. ఎక్కువ ఆదాయంవచ్చే వారిపై క్రమానుగతంగా రాబడి పన్ను పద్ధతిపై హెచ్చురేట్లు విధించబడాలి. సాధ్యమైన ప్రదేశాలలో ఈనాడు హెచ్చు భారం పడుతున్న చిన్న రైతులపై పన్నుభారాన్ని తగ్గించాలి."

"1936 డిశంబరులో భారత జాతీయ కాంగ్రెసు అంగీకరించిన వ్యవసాయ కార్యక్రమం లోనూ, ఈ విధంగా చెప్పబడింది. (1) గిట్టుబాటుగాని భూకమతాలపై భూమిశిస్తును రద్దు చేయాలి, (2) ఇతర ఆదాయం వలెనే వ్యవసాయాదాయాల పైన కూడ క్రమానుగతమైన ఆదాయపు పన్ను విధించాలి. కనీస ఆదాయాలను మినహాయించాలి.

ఆంధ్రరాష్ట్రములో ప్రకాశం మంత్రివర్గహయాములో రు 10 లోపు చెల్లించే వారిపై భూమిశిస్తు పూర్తిగా మాఫీ చేయబడుతుందని ప్రకటించడం జరిగింది.

భూమిశిస్తుసంస్కరణలనుగురించి ఆలోచించే మీ కమిటీ పాతచట్రము పరిధిలోనే ఆలోచించక సోషలిస్టు లక్ష్యాని కనుగుణ్యమైన పన్ను విధానాన్నే సూచించి గలరని ఆశిస్తున్నాము.

రైతు సంఘ సూచనలు

పన్ను విధానము, తనుకట్టవలసిన పన్ను మొత్తము ప్రతి రైతుకు సులభంగా తెలియాలి. పన్ను విధింపు సూత్రాలను, సోషలిస్టు సమాజ నిర్మాణ లక్ష్యాలకు అనుగుణ్యంగానూ, భూమి శిస్తు విధానం ఉండాలి. ఆంధ్ర-తెలంగాణా రెండు ప్రాంతాలలోనూ వెనుపెంటనే అమలుపర్చడానికి వీలయినదిగా వుండాలి. సాధ్యమయినంతవరకు భూమిశిస్తు ద్వారా నేడు ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం తగ్గకుండా వుండాలి. యీ సూత్రాలన్నిటినీ దృష్టిలో పెట్టుకుని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం తరఫున యీ క్రింది సూచనలు చేస్తున్నాము.

1. భూమిపై బేసిక్ పన్ను వుండాలి.

2 వ్యవసాయ ఆదాయాలపై వృద్ధిక్రమానుగతంగా పన్ను వుండాలి. కనీస ఆదాయాన్ని యీ పన్నునుండి మినహాయించాలి.

మూడువిధాల బేసిక్ పన్ను

1. పెట్టి భూములపైన, బావుల క్రింద తరిసేద్యం చేయబడుతున్న భూములపైన యకరానికి రు 0-8-0 పన్ను ఉండాలి. అంటే సెంటుకు ½ నయాపైసా.

2. 5 మాసములకు తక్కువగా నీటిసప్లయి ఉన్న నీటివనరులక్రింద తరీ (పల్లపు) సేద్యము చేయబడుతూన్న భూములపైన యకరానికి 1-0-0 పన్ను సెంటుకు ఒకనయాపైసా.

3. 5 మాసములకుపైగా నీటి సప్లయిగల నీటివనరుల క్రింద భూములకు యకరానికి రు 2-0-0 పన్ను ఉండాలి. సెంటుకు 2 నయాపైసలు.

ఆదాయాలపై పన్ను

వ్యవసాయ ఖర్చులు పోను 500/- లేక అంతకు తక్కువగా నికరాదాయం వచ్చే కుటుంబాలను మినహాయించి, అంతకు మించిన నికరాదాయం వచ్చే కుటుంబాలపై వృద్ధిక్రమానుగతంగా ఆదాయపు పన్ను విధించబడాలి. పన్ను రేట్లు స్థూలంగా యీ క్రింది విధంగా ఉండవచ్చునని అభిప్రాయపడుతున్నాము.

నికరాదాయము	పన్నురేటు
500 లకు లోపు	పన్నులేదు
1000 లకు లోపు నికరాదాయం వచ్చే కుటుంబాలపై	ప్రతి రూపాయికి 5 న. పై. చొప్పున
1500 లోపు	7½ నయా పైసలు
2000 లోపు	10 న. పై.
2500 లోపు	12 న. పై.
2500 లకు పైన	15 న. పై

1. కుటుంబ ఆదాయాన్ని గత 5 సంవత్సరాల సగటు ఉత్పత్తి, సగటు ధరలనుబట్టి, వ్యవసాయ ఖర్చులనుబట్టి నిర్ణయించాలి. ప్రతి ఏడాది జనవరిలో ఆ యా రైతు పండించిన వివిధ పంటలను వీరి యానుబట్టి ఆదాయాన్ని లెక్కకట్టి పన్ను విధించాలి.

2. వ్యవసాయాదాయాలపై పన్ను విధింపుకుగాను ఒక కుటుంబములోని మైనరుసభ్యులు విభాగమయినప్పటికీ ఒక యూనిట్టుగానే పరిగణించి పన్ను విధించాలి.

3. ఆదాయాన్ని లెక్కగట్టడానికిగాను ఆ కుటుంబసభ్యులకు రాష్ట్రంలో ఎక్కడయినా సేకరాయింటుగాగాని లేదా వేరువేరుగాగాని వున్న భూమినంతా ఆ కుటుంబానికి చెందిన భూమిగానే పరిగణించాలి.

4. సగటు ఖర్చులను నిర్ణయించే సందర్భంలో వివిధ ప్రాంతాలలోనూ, వివిధ పంటలకు, వివిధ నీటి వనరుల క్రింద అయ్యే ఖర్చులను, ఇతరప్రత్యేకతలను పరిగణనలోకి తీసుకోవాలి.

పైన జెప్పిన బేసిక్ పన్ను, ఆదాయాలపై పన్ను గాక, నీటి తీరువాగాని, వాణిజ్య పంటలపై ప్రత్యేక పన్నుగాని, రెవెన్యూ సర్ఛార్జిగాని, భూమిపైగాని లేదా పంటలపైగాని మరే యితర పన్ను విధించరాదు.

బేసిక్ పన్ను, వ్యవసాయాదాయాలపై పన్ను కలిసి ఒక వ్యక్తి చెల్లించే మొత్తం పన్నుపై రూపాయికి 0-4-0 కు మించకుండా లోకల్ ఫండు సెస్సులు రాష్ట్రమంతటా విధించబడాలి.

వ్యవసాయాదాయాలపై పన్ను విధించడానికి, ఆదాయాలను లెక్కగట్టడం కష్టమని, ఎక్కువమంది తప్పించుకుపోతారని వచ్చేవాదనలు సరిగావని, మేము అభిప్రాయ పడుతున్నాము. మేము సూచించిన పద్ధతివల్ల ప్రతి ఏడాది జనవరిలోనూ, అంతక్రితం 5 ఏళ్ళ సగటుల ఉత్పత్తి ధరలు, ఖర్చులుబట్టి, ఆ యా రైతులుచేసిన పంటలు, విస్తీర్ణాన్నిబట్టి ఆదాయం లెక్కగట్టడంలో ఏమీ చిక్కు వుండదని స్పష్టంచేస్తున్నాము. రైతు సంఘం సూచించిన పన్నువిధానం వల్ల ప్రభుత్వానికి ప్రస్తుతం వస్తున్న ఆదాయంకంటే ఏ మాత్రమూ తక్కువరాదని ఖచ్చితంగాచెప్పగలం. యిది ఆలోచించి, అమలు జరపడానికి ప్రభుత్వానికి సూచించాలి.

కొత్తగా నిర్మాణమవుతున్న ప్రాజెక్టుల క్రింద, ఇతర నీటి వనరుల క్రింద క్రొత్తగా సాగులోకివచ్చే భూములపై అభివృద్ధిపన్ను

ప్రదేశ్ రైతుసంఘం ప్రకటన

హైద్రాబాద్, జూలై 6

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావుగారిలా ప్రకటిస్తున్నారు.

ప్రస్తుత శిస్తువిధానానికి మారుగా భూమిపై స్వల్పమైన బేసిక్ పన్ను, వ్యవసాయాదాయాలపై పన్ను ఇందులో సూచించబడ్డాయి. కొంతమంది రైతుకార్యకర్తలు కలిసి చర్చించినమీదట ఈ క్రొత్తపద్ధతికి సంబంధించిన కొన్ని వివరాలు ఇందులో పేర్కొనడం జరిగింది. జిల్లారైతుసంఘాలు, రైతుకార్యకర్తలు ఈ భాగానికి సంబంధించి తమ అభిప్రాయాలను, సూచనలను సాధ్యమైనంత త్వరగా ప్రదేశ్ రైతు సంఘానికి పంపాలని కోరుతున్నాను. ఆ సూచనలను, మెమొరాండంలను రాష్ట్ర రైతు కార్యవర్గం తరువాత చర్చిస్తుంది. అనంతరామన్ కమిటీ విచారణకు వచ్చినప్పుడు ఆ యా జిల్లాల్లోని రైతు సంఘాలు ప్రదేశ్ రైతు సంఘం చేసిన సూచనలను బలపర్చుతూ మెమొరాండములు యివ్వాలి. ఆ యా జిల్లాల్లోని శిస్తు విధింపు పద్ధతి, రేట్లను, వాటికికల ప్రత్యేకతలను కూడ కమిటీ దృష్టికి తీసుకు రాగోరుతాను.

అసమర్థుడైన మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టరు

కైకలూరు, జూలై 4

కృష్ణాజిల్లా మత్స్య పారిశ్రామిక సంఘ అధ్యక్షుడు శ్రీ డి. కొండయ్యగారు ఇలా వ్రాస్తున్నారు:

ఆంధ్రలో మత్స్యసంపద అపారంగా లభిస్తుంది. కాని దీనిని వినియోగించుకోవడంలేదు. ఇందుకు నిర్దిష్టమైన కార్యక్రమంకూడ లేదు. ఈ విషయంలో అన్ని రాష్ట్రాలకంటె మనం వెనకపడివున్నాం.

ఈ దురదృష్టకర పరిస్థితికి సాంఘిక సలహాదారే కారణం. ఇతడు ఈపదవికి పనికిరాడని కేంద్ర మత్స్య శాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పారు. అయినప్పటికి ఆంధ్ర ప్రభుత్వం ఎలాంటిచర్య తీసుకోవడంలేదు. పైపెచ్చు ఇతనిని ఇంకాపైకి ప్రమోట్ చేస్తున్నది. వివిధ రాష్ట్రాలనుండి అనేకమంది విదేశాలకువెళ్ళి ఈ పరిశ్రమలో చక్కని తరీఫీదు పొందివచ్చారు.

కాని ఆంధ్ర మత్స్యశాఖనుండి ఎవరినీ పంపకుండాడిప్యూటీడైరెక్టరు అడ్డుపుల్లలు వేస్తున్నాడు. అస్థానకలిగిన డిప్లమో హోల్డర్లకు ప్రమోషన్లు ఇవ్వడంలేదు. ప్రభుత్వానికి ఇతడు ముద్దుబిడ్డ అయినట్లుంది. ఆంధ్రలో మత్స్య పరిశ్రమ అభివృద్ధి కావాలంటే కేంద్రప్రభుత్వం నుండి కాని, ఇతర రాష్ట్రంనుండి కాని నిపుణుడైన ఉద్యోగిని తీసుకొని రావాలి.

నాగార్జున సాగర్ ఆనకట్టు నిర్మాణంలో దుబారా

కంట్రాక్టర్ల దోపిడీకి అధికారుల అండ

విజయపురి, జూలై 5

మంత్రుల అండగల కంట్రాక్టర్లు నాగార్జునసాగర్ ప్రాజెక్టులో విపరీతమైనలాభాలు ఆర్జిస్తున్నారనీ, ప్రభుత్వం కోటాను కోట్లు ఖర్చుపెడుతున్న ఈ ప్రాజెక్టు నిర్మాణంలో డబ్బు వృధాకాకుండానూ, ప్రాజెక్టు నిర్మాణంలో ప్రధాన పాత్ర వహిస్తున్న కార్మికులకు న్యాయం జరిగేట్లు చూడటం శాసనసభ్యులందరి విద్యుక్తధర్మమని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉద్యోగ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ మోటూరి పరంధామయ్యగారు ప్రకటిస్తున్నారు.

వారా ప్రకటనలో ఇలా వివరించారు.

"నాగార్జునసాగర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న ప్రతి పెద్దకంట్రాక్టరుకు ఏదోఒక మంత్రితో గట్టిసంబంధాలున్నాయి. అందువల్ల కోరినలాభాలు గిట్టించుకో గలుగుతున్నారు. ఇటీవల నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆనకట్ట నిర్మాణానికి రేట్లు పెంచారు. ముందు యూనిట్ 1 కి రు 42-8-0 వుండేది. అప్పుడు తాపీపనివారికి రు 14/- లు, కార్పెంటర్ కార్మికులకు రు 9/-లు, రాయి తోలేవారికి రు 10/- లు మొత్తం 33 రూపాయలు ఖర్చులుపోగా, యూనిట్‌కు రు. 9-8-0 కనీస లాభముండేది. దానిని యిప్పుడు రు45/-కు పెంచారు. అంటే యూనిట్ 1 కి రు 12/- లు ముట్టుకున్నది. ఒక్కొక్క కంట్రాక్టరు రోజుకు 50 నుండి 75 యూనిట్లవరకు పని చేయిస్తున్నాడు. అంటే సెలవుకనీసం 15 వేల పైచిలుకు (ఆదివారాలు పోను) సంపాదిస్తున్నాడు. ఈకంట్రాక్టర్ల సిబ్బందికింద సెలవు 6 వందలకు మించి ఖర్చు కావడం లేదు. కాని ఈ మొత్తంలో ఇంజనీర్ల భాగం తెలియవలసి వుంది. యూనిట్ రేటు పెంచినందుకు వారికి కూడ భాగముండక తప్పదనే తోస్తున్నది.

కార్మికులకూలీరేటులో కోత

కాని కార్మికులు, కూలీలు మాత్రం అవకాశం దొరికినప్పుడల్లా కంట్రాక్టర్ల దిగ్గొస్తున్నారు. మూడో కార్మికులకు లోగడ ఇస్తున్న రోజుకూలి రు 8 నుండి రెండు రూపాయలకు తగ్గించారు. ఈ దురాగతాన్ని కప్పిపుచ్చుకొనడానికై వీరు ఇక్కడ పని చేస్తున్న ఆంధ్రులకు ఆంధ్రేతరులకు మధ్య తగవులు పెడుతున్నారు. ఇటీవల జరిగిన ఘర్షణల తరువాత మిగిలివున్న కేరళ కార్మికులనుకూడ ఏదో ఒక రకంగా వెళ్ళగొడితే అ ఖాళీల్లో మిగుళ్ళను నియమిస్తామని ఆంధ్ర కూలీలకు కంట్రాక్టర్లు ఆశలు చూపుతున్నారు.

ఈ విషయాలను గురించి ప్రభుత్వం, 'నాగార్జున సాగర్ బోర్డు' పట్టించుకోక పోవడమే తాము కూడ కార్మిక వ్యతిరేకవైఖరి అవలంబించింది.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు యస్. టి. వోలు సుమారు 6 వందలమంది మే 21 న తమ ఇబ్బందులను గూర్చి ముఖ్యమంత్రికి నివేదించడానికై వచ్చారు. ముఖ్యమంత్రి వారిని చూడటానికి నిరాకరించారు. అందువల్ల వారు ప్రదర్శనాలు చేశారు. ముఖ్యమంత్రి పోలీసు బలగాన్ని పిలిపించవలసిన పరిస్థితి వచ్చిందంటే యస్. టి. వోలలో ఎంత అసంతృప్తి కలిగిందో ఊహించవచ్చు. పైగా యస్. టి. వో. సంఘం తరఫున ముఖ్యమంత్రి వద్దకు రాయబారం వెళ్ళిన ఒకరిద్దరిని తొలగించివేశారు. యథారాజా తథాప్రజా. కంట్రాక్టర్లు ప్రభుత్వాన్ని ఒరవడిగా పెట్టుకొన్నారు.

పనినాణ్యం తగ్గింది

డాం నిర్మాణంలో పనినాణ్యం తగ్గిందని, నిజాయితీ గల ఇంజనీర్లు బాహాటంగా అంటున్నారు. డాం నిర్మాణం అంచనాల ప్రకారం జరగడం లేదని, పని నాణ్యం బాగా తగ్గిపోతున్నదనీ, అడుగడుగునా హెచ్చరిస్తూ కంట్రాక్టర్లకు పాసకంలో పుడకలా ఉన్న ఒక సూపరింటెండింగ్ ఇంజనీయరును ప్రభుత్వం ప్రాజెక్టునుండి బదిలీ చేయడం గమనార్హం.

ఆంధ్రులకు గర్వకారణంగా ఉండాలని మనమంతా కొండంత ఆశలు పెట్టుకొన్న ఈ ప్రాజెక్టు పరిపాలనావ్యవస్థలో చేరుకొనిపోయిన అవినీతిని తొలగించడానికి పార్టీబిభేదాలు లేకుండా ప్రతి ఒక్క రూ ముఖ్యంగా శాసనసభ్యులు ఆందోళన చేయడం అవసరం.

లేఖలు

యం. బి. బి. యస్. సెలెక్షన్ కమిటీ చేస్తున్న జాప్యం

ఈ సంవత్సరం మెడికలు కోర్సులకు ఆంధ్రప్రాంతానికి ముగ్గురు గల కమిటీని గవర్నమెంటు ప్రకటించింది. దీనికి శ్రీ శంకరేశ్వర విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలరు శ్రీ గోవిందరాజులనాయుడు అధ్యక్షుడు గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాలు శ్రీ జగన్నాథరెడ్డి, పార్లమెంటుసభ్యుడు శ్రీ కర్ణంరాజు సభ్యులు.

ఈ కమిటీ ఇంతవరకు ఎన్ని అప్లికేషనులు వచ్చినవి, ఎంతమందికి అవకాశం కల్పించేది వివరములు ప్రకటించలేదు.

తెలంగాణా ప్రాంత కమిటీ అభ్యర్థుల సంఖ్య, ఇంటర్వ్యూతేదీలను, ఆయా జోనులకు సంబంధించినంతవరకు, దాపరికం లేకుండా ప్రకటించింది. జూలై 5 వ తేదీ హిందూలో అట్టి ప్రకటనను చూడవచ్చు.

గవర్నమెంటుకూడా కోజుకొక సవరణ ప్రకటించుకూ మభింపు తేడీని పొడిగించుకూ కాలయాపన చేస్తున్నది.

ఇప్పటికైన ఆంధ్రప్రాంత కమిటీ వెంటనే ఎన్ని అప్లికేషనులు వచ్చినవి, ఎంత మందికి అవకాశం చూపించేది, క్యాండిడేట్సు ఎలిజిబిలిటీ లిస్టును, ఇంటర్వ్యూ తేదీలను, వెంటనే ప్రకటించేలాగా చూడాలని కోరుచున్నాను.

టి. బి. యస్. రావు.
గుంటూరు.

సామాన్య విజ్ఞాన పరిశోధనా సంస్థల ఆధ్వర్యాన పాంత్రిలో ఇద్దరు ఎట్టుకాస్త్రవిజ్ఞాన, సాంకేతిక సంస్థల మధ్య సమన్వయ కార్యక్రమం ప్రారంభమైంది.

మోడల్
న్యూ వాండియన్
ఎసి ఎసి/డిసి. బ్యాటరీ
* 6 అదనపు లైనవాల్వులు
* 5 బ్యాండ్ స్ప్రెడ్
* R. F. స్టేజి
* క్రావ్యమైన 6"×9" స్పీకరు
* టోన్ కంట్రోలు, మ్యాటర్ ఆ

వెల: రు 335/- నికరం.
(లోకల్ పన్నులు అదనం)
సోల్‌డిస్ట్రిబ్యూటర్లు:
జె - ఒ - ఫోన్ కంపెనీ
13 మింట్ స్ట్రీట్ - మద్రాస్ - 3
అథరైజ్‌డ్ డీలర్స్:
ఈస్టర్న్ ఏజన్సీస్
ప్రకాశంరోడ్ - విజయవాడ
గణేశ్ కంబైన్స్
కొత్తపేట - మచిలీపట్నం.

పెళ్ళి కుమారుడు ...
పెళ్ళి కూతురుతో
ఏమన్నాడు?

మనము ఒక గ్లాసు
రెక్స్
త్రాగుదము
ఇది పానీయములలో శ్రేష్ఠమైనది

అతెంటిక్ స్కాచ్, తెమిస్ కాస్కెట్,
కైన్ జ్యూస్ కార్నియర్,
తెమిస్ జాక్, మరియు
నిండిన
మీ రెక్స్ స్టోర్‌ను సందర్శించండి
రాక్స్ ప్రొడక్ట్స్ కం. (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్
కోయంబుత్తూరు
ఏజెంట్లు: పారి అండ్ కో., లిమిటెడ్.

మిల్లుబట్టల సుంకం తగ్గింపు చేనేత పరిశ్రమకు పెద్దదెబ్బ

రాష్ట్ర చేనేత సహకార సంఘ అధ్యక్షుని విమర్శ

విజయవాడ, జూలై 6

ముతక, మధ్యరకం బట్టలపై ఎక్సైజు డ్యూటీ తగ్గించడంద్వారా కేంద్ర ప్రభుత్వం ఏటేటా 20 కోట్ల ఆదాయాన్ని కృష్ణార్పణం చేయడమే కాక, లక్షలాది చేనేత వృత్తివారికి బ్రతుకుదెరువుగా వున్న చేనేత పరిశ్రమ బాగోగులను గాలికి వదలివేసిందని, ఆంధ్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘాధ్యక్షుడు శ్రీ ఇనువర్తి వీరభద్రరావు నేడు విమర్శించారు.

ముతక, మధ్యరకం బట్టపైనుంకం తగ్గిస్తూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుపై శ్రీ వీరభద్రరావు ఇలా ఒక పత్రికా ప్రకటన జేశారు:

ప్రభుత్వం తాము నియమించిన ఒక ప్రత్యేక కమిటీ చేసిన సిఫార్సులను ఆధారంగాచేసుకొని ఈనిర్ణయం చేసినమాట వాస్తవమే కాని ఈ కమిటీసభ్యుల నియామకం, వీరి పరిశీలనకు పంపబడ్డ విషయాలు, వీరు నిర్దేశనుతయారు చేయడానికిచ్చిన స్వల్ప వ్యవధి మొదలగు విషయాలన్నిటిని పరిశీలిస్తే, జాలి పరిశ్రమకు సాధ్యమయినంత సహాయం చేయాలని ప్రభుత్వం అడివరకే నిర్ణయించుకొన్నదనేది స్పష్టమవుతుంది. ఈ నిర్ణయం చేయకముందు కేంద్ర ప్రభుత్వం కనీసం రాష్ట్ర ప్రభుత్వాలనుకాని, చేనేత పరిశ్రమ ప్రతినిధులనుగాని సంప్రదించక పోవడం గమనార్హం. చేనేత ఉత్పత్తిలో ప్రధాన భాగంగా ఉన్న చీరలు, ధోవతులతో మిల్లులో తయారయ్యే ముతక, మధ్యరకం చీరలు, ధోవతులు పోటీచేయడానికి వీలు కల్పించడమే ప్రభుత్వోద్దేశ్యమని స్పష్టమవుతున్నది.

ఈపరిస్థితుల్లో ప్రభుత్వం చీరలు, ధోవతులు చేనేత మగ్గాలకు కేటాయించి, మిల్లుల ఉత్పత్తిని సంవత్సరానికి 400 కోట్ల గజాలకు పరిమితం చేయడం ఈ సమస్యకు సమంజసమయిన పరిష్కారం. ఈ లోగా ప్రభుత్వం మిల్లుబట్టలపై తగ్గించిన ఎక్సైజు డ్యూటీ రేటుమేరకు చేనేత బట్టలపై రిబేటు హెచ్చించాలి.

బొబ్బిలి సంగీత వాయిద్య పరిశ్రమ

హైదరాబాద్, జూలై 6

బొబ్బిలిలోని సంగీత వాయిద్య పరిశ్రమకు మంచి భవిష్యత్తు ఉందని అఖిలభారత చేతిపరిశ్రమల బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ ఇటీవల అక్కడకు వెళ్ళి చూసివచ్చిన పిమ్మట తెలియజేశారు. శ్రీమతి చట్టోపాధ్యాయ అరకు లోయలో తయారుకాకేసే బట్టల పరిశ్రమను కూడా మెచ్చుకొన్నారు.

ఏమునాడు?

'ఆహారసమస్య పరిష్కారంలో పార్టీ విభేదాలకు తావులేదు'

కేంద్ర ఆహార మంత్రికి ప్రదేశ్ రైతుసంఘ ప్రతినిధివర్గం నివేదన

అధికాహారోత్పత్తి జాతీయ కర్తవ్యమని వివరణ

['విశాలాంధ్ర' విలేఖరి]

హైద్రాబాద్, జూలై 6

ఆహార సమస్యను జాతీయ సమస్యగా పరిగణించాలనీ, సంకుచితమైన పార్టీ రాజకీయాల దృష్టిని విడనాడి, ఆహార సమస్యా పరిష్కారానికి అన్నివర్గాల సహకారంతో ప్రజలను సమీకరించాలనీ సూచిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ ప్రతినిధివర్గంవారు కేంద్ర ఆహారమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్‌కు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘం తరఫున ప్రధాన కార్యదర్శి వై. వి. కృష్ణారావు, శాసనసభ్యులు కెల్లంకి విశ్వేశ్వరరావు, కె. ఎల్. నరసింహారావుగార్లు కేంద్ర ఆహారమంత్రి శ్రీ జైన్‌కు కలుసుకొన్నారు. వారు తమ విజ్ఞాపన పత్రంలో ఈ క్రింది అంశాలు ఉదహరించారు.

కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఆహార సమస్యను సంకుచితమైన పార్టీ దృష్టితో మాత్రమే చూస్తున్నది. అందుచేతనే ఈ సమస్యా పరిష్కారానికి ప్రజా సామాన్యాన్ని సమీకరించటంలో విఫలమవుతున్నది.

అధికాహారోత్పత్తికి రైతాంగాన్ని ఉత్సాహపరిచేందుకు, ఉత్తేజపర్చేందుకు రైతుసంఘం కృషి చేస్తున్నది. అయితే, ఈ కృషికి ప్రభుత్వమూ, ప్రభుత్వోద్యోగులు ఇచ్చే సహకారంపైనే ఈ ఉద్యమ జయాపజయాలు ప్రధానంగా ఆధారపడి వుంటాయి.

అధికాహారోత్పత్తి ఉద్యమం జయప్రదం కావాలంటే, ప్రభుత్వం తక్షణం ఈ క్రింది చర్యలను తీసుకోవటం అవసరం.

1. ఇరిగేషన్ సదుపాయాలను, ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్ సమస్యలను చర్చించేందుకు తహసీలా కార్యాలయాలలో రెవెన్యూ, పి. డబ్ల్యు. డి. ఉద్యోగులు, స్థానిక ప్రజా సంఘాల ప్రతినిధులతోకూడిన ఇరిగేషన్ మహాసభలు జరిపించాలి.

2. కొత్తగా నిర్మించిన ప్రాజెక్టుల క్రింద సాగయ్యే ప్రాంతాలలో పేద రైతులకు ఆర్థిక సహాయం చేయాలి; పెండటి కొద్ది సంవత్సరాలలోను నీటిపన్నులూ, అభివృద్ధి పన్నులను రద్దుచేయాలి. భూములను సాగులోకి తీసుకు రావటానికి నిరాకరిస్తున్న పెద్ద పెద్ద భూస్వాముల విషయంలో కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఉదాహరణకు తుంగభద్ర ప్రాజెక్టుక్రింద కేల ఎకరాలభూమి గల భూస్వాములు తమ భూములను సాగుచేయ నిరాకరిస్తున్నారు.

3. అధికాహారోత్పత్తికి అవసరమైన విద్యుచ్ఛక్తిని వెంటనే రైతులకు సరఫరాచేయాలి.

4. కృష్ణా బ్యారేజ్ క్రింద ఆదనంగా సాగయ్యే లక్ష ఎకరాలకు నీటిని వెంటనే సరఫరాచేసేందుకు పథకాలను పూర్తిచేయాలి. అలాగే కడప కర్నూలు కాలువ క్రింద రెండు లక్షల ఎకరాలను సాగులోకి తేవటానికి అవసరమైన ధనాన్ని తక్షణం మంజూరుచేయాలి.

నిజాం సాగర్ ప్రాజెక్టు మరమ్మతులు పూర్తి చేయించి, దానిని ఇంకా పెంచాలి.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి పోలీసాలకొద్దిమొత్తంమాత్రమే మంజూరు చేస్తున్నందుకు ఈ విజ్ఞాపన పత్రంలో విచారించారు.

తక్కువ రుణాలను మంజూరు చేయటంలో జరుగుతున్న జాప్యాన్ని కూడా ఆపాలన్నారు.

ఆంధ్రప్రభుత్వం రూపొందించిన భూసంస్కరణల ప్రణాళికా సంఘం సూచనలకు పూర్తిగా విరుద్ధమైన వైనప్పటికీ, వాటిని ప్రణాళికా సంఘం ఆమోదించటం ఆశ్చర్యకరమని ఇందులో ఆక్షేపించారు.

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, జూలై 7

నేడు కృష్ణానది ఆనకట్టమీద 9.1 అడుగుల నీరు వున్నది.

కాంగ్రెసుమురా కొట్లాటలు

రాజస్థాన్‌లో

ఝున్ ఝునూ, (రాజస్థాన్) జూలై 6

కాంగ్రెసులోని రెండు వర్గాల మధ్య జరిగిన కొట్లాటలో 8 మంది గాయపడ్డారు. వీరిలో ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

కొట్లాటసమయంలో లాఠీలు, రాళ్ళు ధారాళంగా ఉపయోగించారు. ముష్టియుద్ధంకూడా జరిగింది. రాజస్థాన్ కాంగ్రెస్‌సంఘ సమావేశంలో పాల్గొనటానికి వచ్చిన రాష్ట్ర కాంగ్రెసు నాయకులకు స్వాగతమిచ్చేనిమిత్తం జిల్లా కాంగ్రెస్ సంఘంవారు ఊరేగింపు ఐయిదేరదీశారు. మరొక ముఠావారు నల్ల జెండాలప్రదర్శన జరిపారు. స్వాగత ఆర్చీలను పీకివేశారు. కాంగ్రెసు నాయకులు బసచేసే యింటికి నిప్పు పెట్టారు.

కాయకష్టంఅవసరం

ప్రధాని నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, జూలై 6

యువకులంతా కనీసం ఒక సంవత్సరంపాటైనా కాయకష్టం చేయాలనీ, కాయకష్టం చేయటం వారితోటి ప్రయోజనకారి కానలదనీ ప్రధాని నెహ్రూ నేడిక్కడ భారత సేవక్ సమాజ్ కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

జాతీయ నిర్మాణ కృషిలో పాల్గొనటం ప్రతి భారతీయుని విధ్యుక్త ధర్మమని ఆయన ఉద్బోధించారు.

హైద్రాబాద్, జూలై 5

శేషసామాన్యభాషగా దేవనాగరలిపిలో హిందీమాత్రమే తయారు కాగలదని, ప్రజాస్వామ్య భారతదేశ అవసరాలకు అది అనుగుణంగా ఉంటుందని కేంద్రహోంశాఖ మంత్రి శ్రీ బి. ఎన్. శాస్త్రి ఇక్కడ జరిగిన రాష్ట్రేతర కన్నడిగ మహాసభలో మాట్లాడుతూఅన్నారు.

బ్రస్సెల్స్‌లో మికోయన్

బ్రస్సెల్స్, జూలై 6

సోవియట్ ఉప ప్రధాని అనస్తాస్ మికోయన్ బ్రస్సెల్స్‌లో జరుగుతున్న ప్రపంచ పారిశ్రామిక ప్రదర్శనను తిలకించటానికి అక్కడికెళ్ళారు.

భారతదేశంలోని దుర్గాపూర్‌లో బ్రిటిషువాళ్లు నిర్మిస్తున్న ఉక్కు కర్మాగారం నమూనాను బ్రిటిష్ ప్రదర్శనశాలలో చూసినప్పుడు, మికోయన్ ఇలా వ్యాఖ్యానించారు.

"భారతదేశంలో మేము కూడా ఒక ఉక్కు కార్మాగారం నిర్మిస్తున్నాం. ఈ రెండింటిలో ఏది మంచిదో పోల్చి చూచుకోండి"

అటుతర్వాత ఒక క్షణం ఆగి, ఆయన మళ్ళీ ఇలా అన్నారు:

ఉత్తర అట్లాంటిక్ కూటమితో మీ కాలం వృథా చేసుకోటంకన్నా ఇలాంటి పని చేయటం చాలా మంచిది.

రేపు మంగళవారం నాడు ప్రారంభమవుతున్న తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ మహాసభకు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ తరఫున హాజరవుతున్న సోహోద్ర ప్రతినిధివర్గానికి నికిటా క్రుశ్చేవ్ నాయకత్వం వహిస్తారని 'టాస్' వార్తా సంస్థ ప్రకటించింది.

'తగాదాల పరిష్కారానికి యుద్ధం సాధనంకారాదు'

పాకిస్తాన్ ప్రధాని నూన్ ప్రకటన

లాహోర్, జూలై 5

భారతదేశంతోగాని, మరే దేశంతోగాని తనకున్న తగాదాలను తీర్చుకోడానికి పాకిస్తాన్ యుద్ధానికి పూనుకోదు అని పాక్ ప్రధాని ఫిరోజ్ ఖాన్ నూన్ నేడొక పత్రికా గోష్ఠిలో అన్నారు. భారతదేశంతో యుద్ధం పెట్టుకోవాలనటం వట్టి పిచ్చిమాటఅని ఆయన అన్నారు.

అయితే, భారతదేశంతో ఒక నిర్యుద్ధ ఒడంబడికను చేసుకోడానికి ఒప్పుకుంటారా అని విలేఖరులు అడిగారు.

భారతదేశంతో యుద్ధం చేసే ఉద్దేశం పాకిస్తాన్‌కు లేకపోయినప్పటికీ, ఇలాటి నిర్యుద్ధ ఒడంబడిక అవసరం ఏమీలేదని నూన్ జవాబు చెప్పారు.

ఇలాంటి ఒడంబడిక చేసుకోవాలని ప్రధాని నెహ్రూ లోగడ ప్రతిపాదించిన విషయాన్నీ, మునుపటి పాక్ మంత్రివర్గాలన్నీ కూడా ఆ సూచనను నిరాకరించిన విషయాన్నీ నూన్ జ్ఞాపకం చేశారు.

ప్రధాని నెహ్రూ ఇప్పుడు మరొక సారి ఈ ప్రతిపాదనచేస్తే దానిని గురించి పునరాలోచిస్తారా అని విలేఖరులు అడిగారు.

"ఆయనను అడగనివ్వండి. అప్పుడు నా జవాబును వింటారు" అని నూన్ అన్నారు.

"మీది క్షాత్రవంశంకదా, యుద్ధమంటే ఎందుకు భయం?" అని ఒక విలేఖరి అడిగారు.

"అన్ని సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకుంటూవున్న ఐరాస ప్రణాళికపై కక్కిన నాయక శేషాలన్నిటితోపాటు పాకిస్తాన్ కూడా సంతకం చేసింది"నని నూన్ జవాబు చెప్పారు.

"నేను ప్రధానిగా ఉన్నంతకాలం యుద్ధంఅనేది ఉండదు. పాకిస్తాన్ చుట్టూ మిత్రరాజ్యాలు ఉండాలనేదే నా అభిలాష" అని నూన్ అన్నారు.

కాశ్మీర్‌కోసం భారత దేశంపై యుద్ధంచేయాలని ముస్లింలీగ్ నాయకుడు కయ్యూమ్‌ఖాన్ చేస్తూన్న ప్రకటనలను నూన్ ఖండించారు.

"యుద్ధం చేయాలట! భారత, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధం జరగాలనడం కట్టి పిచ్చిమాటలుతప్ప మరేమీకాదు. మేము అధికారంలో ఉన్నంతకాలం శాంతియుత మార్గాల ద్వారానే సమస్యా పరిష్కారంకోసం ప్రయత్నిస్తాముగాని, బలప్రయోగానికి పూనుకోము అని చెప్పడానికి నా కేమాత్రమూ సంకోచంలేదు. బలప్రయోగానికి పూనుకుంటానని పాకిస్తాన్ అంటే, ఆ మరుక్షణంలోనే నా గౌరవ ప్రపంచయాత్రకు పాకిస్తాన్‌కు ఎదురు తిరుగుతుంది", అని నూన్ అన్నారు.

కాశ్మీర్ విషయమై భారత దేశంతో యుద్ధం చేయాలని అంటున్న ముస్లింలీగే ఈ కాశ్మీర్ సమస్యను తెచ్చిపెట్టిందని నూన్ అన్నారు.

లెబనాన్‌లో "జోక్యం" వుంటే మేమెప్పుడో పసికట్టేవాళ్ళం

ఐరాస పరిశీలనాసంఘ నాయకుని ప్రకటన

బీరుట్, జూలై 5

లెబనాన్‌లోగనుక పెద్దయెత్తున ఐయుధాలుండి "జోక్యం" వుండివున్నట్లయితే దాన్ని మేం మొట్టమొదటే పసికట్టి వుండేవాళ్ళమని లెబనాన్‌లోని ఐరాస పరిశీలక సంఘ నాయకుడు సోమవారంనాడు ఇక్కడ పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

200 మైళ్ళ పొడువున సిరియా-లెబనాన్ సరిహద్దుని మూసివేయడం చాలా అసాధ్యమని ప్లాజా పేర్కొన్నారు.

పర్వతప్రాంతాల్లో యుద్ధం చేయడంలో రాటుతేలిన వెయ్యిమంది సైనికులైనా ఆ సరిహద్దును మూసివేయడం చాలా కష్టమైన పని" అని ఆయన అన్నారు.

ఐరాస పరిశీలనాసంఘ ప్రాథమిక నివేదికలోని అంశాల్నిగూర్చి కూడా ప్లాజా పత్రికలవారికి వివరించారు. ఆ సమయంలో పరిశీలనా సంఘ సభ్యులైన భారత ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాల్ కూడా ఈయన ప్రక్కనే వున్నారు.

లెబనాన్ అంతరంగిక వ్యవహారాలలో అరబ్‌రిపబ్లిక్ జోక్యం కల్పించుకొంటూందంటూ లెబనాన్ ప్రభుత్వం ఎన్నో ఫిర్యాదులు చేసింది. కాని మా పరిశీలనలోమాత్రం ఎటువంటి "జోక్యాన్ని" ఎక్కడా చూడలేదని ప్లాజా ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

"సరిహద్దు ప్రాంతాల్లోగనుక ప్రభుత్వం పోలీసుల్ని బందోబస్తుగా కాపలావుంచినట్లయితే, మొత్తం 120 మంది పరిశీలకులు తమ కార్యక్రమాన్ని మరింతశక్తివంతంగా నెరవేరుస్తారని"కూడా ఆయన తెలిపారు.

బీరుట్ - డమాస్కస్ ప్రధాన రోడ్డుకిరువైపులా 12 మైళ్ళవరకున్న సరిహద్దు ప్రాంతం మాత్రమే ప్రస్తుతం ప్రభుత్వ అధీనంలో వుందని పరిశీలనా సంఘ నివేదిక చెప్పడంచింది.

అవసరమైతే రాత్రిపూట విమానాలమీద వెళ్ళి ఫొటోలు తీస్తామని కూడా ప్లాజా విశదపర్చారు. తమ సంఘం రెండవ నివేదికను పదిరోజుల్లో ఐరాసకు సమర్పిస్తామన్నారు.

లెబనాన్ కవ్వింపు చర్య

అలిసాబ్రి ఖండన

కైరో, జూలై 5

లెబనాన్ నుండి ఐక్య అరబ్బు రిపబ్లిక్ దౌత్య ప్రతినిధుల్ని ఏడుగురిని వెళ్ళగొట్టడం ఒక కవ్వింపు చర్య అనీ, ఉద్రిక్తతను మరింత పెంచడమే దీని ఉద్దేశమనీ జాతీయ ప్రధాన సలహాదారుడు అలిసాబ్రి నేడు విమర్శించారు.

ఐక్య అరబ్బు రిపబ్లిక్ ప్రభుత్వం మాత్రం లెబనాన్ దౌత్య ప్రతినిధుల విషయంలో ఇలా వ్యవహరించబోదని ఆయన తెలిపారు.

లెబనాన్‌లో ఐక్య అరబ్బు రిపబ్లిక్ జోక్యం లేదని ఐరాస పరిశీలక వర్గం స్పష్టంగా ప్రకటించినప్పటికీ, పశ్చిమరాజ్యాలు జోక్యం కలిగించుకోవాలా చేయడానికి చామూన్ ప్రభుత్వం చేటికీ తీవ్రంగాప్రయత్నిస్తూనే ఉన్నదని అలిసాబ్రి అన్నారు.

రాజస్థాన్ రాజధాని సమస్య

జైపూర్, జూలై 5

రాజస్థాన్ రాజధాని నిర్ణయానికి కమిటీవారుచేసిన సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఆమోదించింది.

హైకోర్టు జోధ్‌పూర్‌లోనే వుండాలి. జైపూర్ తెంచిని ఎత్తివేయాలి. రాజధానిని జయపూర్ నుంచి కదపనక్కరలేదు. కాని పబ్లిక్ సర్వీస్ కమిషన్, సెకండరీ విద్యాబోర్డు కార్యాలయాలను అజ్మీర్‌లో స్థాపించాలి.

ఈ సిఫారసులను యథాతథంగా ఆమోదించాలని శ్రీ పంత్ కూడా సలహా ఇచ్చారు.

నెల్లూరు జిల్లా రైతుమహాసభ

12, 13 తేదీలలో కావలి తాలూకా కాయిపేటలో

కాయిపేట, జూలై 5

నెల్లూరుజిల్లా 17వ రైతుమహాసభ కావలి తాలూకా కాయిపేటలో జూలై 12, 13 తేదీలలో జరుగుతుంది. ఈ సందర్భంలో కావలి తాలూకా రైతు కార్యకర్తల సమావేశం జూలై 11వ తేదీ ఉదయం 6 గంటల నుండి జరుగుతుంది.

12వ తేదీ శనివారం రాత్రి 9 గంటలకు బహిరంగసభ జరుగుతుంది. అధ్యక్షులు: శ్రీ పానికొమ్ము శశిరెడ్డిగారు, (ఎం. ఎల్. ఏ) ఉపన్యాసకులు: శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు (ఎం. ఎల్. ఏ), శ్రీ గుజ్జల యలమందారెడ్డిగారు (ఎం. ఎల్. ఏ)

సభానంతరం శ్రీ కోనూరి పున్నయ్యగారి హరికథా కాలక్షేపం, కావలి ఫ్రెండ్సు అసోసియేషన్ వారి "వీరతుంకుడు" నాటిక ప్రదర్శించబడుతుంది.

13వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఊరేగింపు 9 గంటలకు బహిరంగసభ జరుగుతాయి.

అధ్యక్షులు: శ్రీ పానికొమ్ము శశిరెడ్డిగారు (ఎం. ఎల్. ఏ)

ఉపన్యాసకులు: శ్రీ చంద్రశేఖర్‌రావుగారు, శ్రీ బసవారెడ్డి శంకరయ్యగారు (ఎం. ఎల్. ఏ.)

సభానంతరం పాలకొల్లు బాల బాలికల దళంవారి బుర్రకథ, ఇతర వైజ్ఞానిక కార్యక్రమాలు ఉంటాయి.

జిల్లా ప్రతినిధులంతా 11వ తేదీ రాత్రికి చేరుకోవాలి. కావలి - పెదపట్టణ బస్సులో వచ్చి పెదపట్టణంలో దిగి రావాలి. ఈ బస్సు కావలిలో రాత్రి 8 గంటలకు బయలుదేరుతుంది.

కందుకూరు - లింగసముద్రం బస్సులో వచ్చి లింగసముద్రంలో దిగి రావాలి. ఈ బస్సు కందుకూరులో సాయంత్రం 6 గంటలకు బయలుదేరుతుంది.

కలిగిరి - కొండాపురం బస్సులో వచ్చి కొండాపురంలో దిగి రావాలి.

పై అన్ని కేంద్రాలలో వలంటీర్లుంటారు. పెదపట్టణ, లింగసముద్రాల నుంచి వచ్చే ప్రతినిధులకు మాత్రం ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటు చేయబడతాయి.

వైద్యరత్న గోపాలాచార్యులుగారి 'జీవిత చరిత్ర'

పొన్నూరులో శ్రీ ఆచంట లక్ష్మీపతిగారిచే ఆవిష్కరణ

పొన్నూరు, జూలై 7

"ఆయుర్వేద సారధులలో కీ. శే. పండిత డి. గోపాలాచార్యులుగారు ప్రముఖస్థానము పొందినవారు"ని నిన్న సాయంత్రం పండిత డి. గోపాలాచార్యులుగారి జీవితచరిత్ర గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

ఆయుర్వేదాన్ని నవీనదృక్పథంతో బోధించడానికి గోపాలాచార్యులుగారు చాలా కృషిచేశారు. ఆయన 1902 లో మద్రాసు ఆయుర్వేదకళాశాలను స్థాపించారు. ఆ కళాశాలలో రసాయనశాస్త్రం, ప్రసూతి వైద్యం, ప్రసూతిచికిత్స, ఆలోపతి మొదలైన విషయాలకు కూడా తగిన ప్రోత్సాహం వుండేది. ఆ కళాశాల అధ్యాపక బృందంలో 1912 లో తాను చేరినతర్వాత నవీనవైద్యం శస్త్రవైద్యంతోబాటు ఆయుర్వేదాన్ని బోధించడానికి కృషిచేశారని శ్రీ లక్ష్మీపతిగారన్నారు.

శ్రీ లక్ష్మీపతిగారు తమ ఉపన్యాసంలో ఇంకా యిలా అన్నారు:

ఆయుర్వేదంలో నిష్ణాతులైనవారు నవీనవైద్యం త్రోసివేయక, ప్రసూతి చికిత్స, ప్రసూతి, పిల్లల ఆరోగ్యం, గ్రామీణ పారిశుధ్యం మొదలైన విషయాలను తెలుసుకోవడం అవసరమనీ, అప్పుడుగాని గ్రామాలలో అల్లోపతి, ఆయుర్వేద వైద్యులు సమిష్టిగా పనిచేయడం సాధ్యపడదనీ అన్నారు.

ఆయుర్వేద సిద్ధాంతాలను ప్రతి ఇంగ్లీషు వైద్యకళాశాలలోనూ వారానికి ఒకసారి బోధించడం మంచిదని సూచించారు.

కేరళ శాంతి సదస్సు

కాలికట్, జూలై 6

స్టార్‌హోం శాంతి మహాసభను బలపరచడం కోసం కేరళ శాంతి సంఘంవారు నేడిక్కడ సదస్సు జరిపారు.

మడపల్లి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ మెహియుద్దీన్ పా అధ్యక్షత వహించారు.

అణ్వాయుధ పాటవ పరీక్షలను, అణ్వాయుధాలతో విమాన విన్యాసాలనూ తక్షణమే చేమరతుగా విరమించాలని ప్రతినిధుల సభలో తీర్మానించారు.

ఇతర దేశాల అంతరంగ వ్యవహారాల్లో పాయుధజోక్యమూనవజాతికే మహావిపత్తుగా పరిణమించగలదని పేర్కొన్నారు. సకల సమస్యల పరిష్కారంకోసం శిఖరాగ్ర సమావేశాన్ని జరపాలనీ ఇలాంటి సమావేశంలో ఆసియా ఆఫ్రికా దేశాల వారికి సముచిత స్థానం ఇవ్వాలనీ అగ్రరాజ్యాలవారికి విజ్ఞప్తిచేశారు. పాటవ పరీక్షలను తక్షణతానుగా విరమించిన సోవియట్ ప్రభుత్వాన్ని అభినందించారు.

ఆగస్టు 6 వ తేదీన "హిరోషిమా దినం" జరపాలని మరొక తీర్మానం చేశారు. ఫ్రెంచి సామ్రాజ్యవాదంతో పోరాడుతున్న అల్జీరియా ప్రజలకు తమ అండదండలను ప్రకటిస్తూ మరొక తీర్మానం చేశారు.

ప్రతినిధులసభలో సుమారు 150 మంది పాల్గొన్నారు. దానికి శ్రీ మాధవన్ నాయర్ అధ్యక్షత వహించారు.

బహిరంగ సమావేశాన్ని మాతృభూమి పత్రికా సంపాదకుడు శ్రీ కె. పి. కేశవమేనన్ ప్రారంభించారు. రెండు ప్రపంచ యుద్ధాలను చూసే 'డర్గతి' తనకు పట్టినందువల్ల ఈ సభను ప్రారంభించడానికి ఒప్పుకొన్నానన్నారు.

ఇప్పుడుకాని యుద్ధం ప్రజ్వరిల్లితే అది పూర్వపు యుద్ధాలలాగ వుండదు. అది మానవ జాతికంతకీ అంతులేని యాతనలను కొనితస్తుంది. అలాంటిదశకు మన మిప్పుడు చేరాం. అందుకని మనం యుద్ధాలను నివారించడానికి మార్గాలను వెతకాలి.

ప్రపంచంలో అనేక సిద్ధాంతాలున్నాయి. అనేక జీవన విధానాలున్నాయి. కానిమనఅభిప్రాయాలుజీవన విధానాలు ఏమైనప్పటికీ మన ఆర్థిక వ్యవస్థ ఏదైనప్పటికీ వాటిని ఇతరులపై రుద్దడానికిమాత్రం ప్రయత్నించరాదు. అలాచేసేహక్కు మనకులేదు. మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఇతరులను కూడా అనుభవించనీయాలి.

అంతా ఈ విషయాన్ని గ్రహిస్తే యుద్ధాలనేవి వుండవు. సహనధాన్ని గురించి ఈ దేశంలోనూ, ఇతర దేశాల్లోను కూడా ప్రచారం చేయవలసిన అవసరం వుందని శ్రీ కేశవమేనన్ అన్నారు.

యూరపియన్ కాంగ్రెసుపైనిషేధం

బెర్ట్రాండ్ రస్సెల్ నిరసన

లండన్, జూలై 5

అణ్వాయుధ ప్రయోగాలను గురించి చర్చించడంకోసం నేడు బాస్లిలో సమావేశం కావలసిన యూరపియన్ కాంగ్రెసుపై నిషేధాలను విధించినందుకు నిరసన తెలియజేస్తూ స్విస్ అధ్యక్షునికి ప్రముఖ బ్రిటిష్‌తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ బహిరంగలేఖ వ్రాశారు.

"మానవ క్షేమాన్ని కోరేవారందరి మెప్పును పొందిన అంతర్జాతీయ సహనశీలం మీకుసాంప్రదాయకంగా వుంది. కాని ఈ నిర్ణయంవల్ల మీరా సంప్రదాయాన్ని ఉల్లంఘించినట్లు స్పష్టంగాకనిపిస్తున్నది" అని రస్సెల్ ఆ లేఖలో పేర్కొన్నారు.

అణ్వాయుధ విసర్జనకై ఆందోళన జేసే సంఘానికి బెర్ట్రాండ్ రస్సెల్ అధ్యక్షుడు. పశ్చిమ జర్మనీ విధానాలను నిరసించడానికీ, హైడ్రోజన్ బాంబులను సంపాదించాలని తాపత్రయ పడుతున్న స్విస్ ప్రభుత్వాన్ని ఖండిస్తూ తీర్మానాన్ని చేయడానికి అవకాశం లేకుండా చేయడానికే ఈ నిషేధాజ్ఞలను జారీచేసినట్లు కనిపిస్తున్నదని ఆయనవ్యాఖ్యానించారు.

"అణ్వాయుధాల నిర్మాణాన్ని మీరు సాధించేవరకూ వాటివల్ల కలగనున్న ప్రమాదాలసంగతి మీ ప్రజలకు తెలియకుండా, గోప్యంగా వుంచాలని మీరు భావిస్తున్నట్లు అనుమానం కలుగుతున్నది. ఈ అనుమానాన్ని మీరు తొలగించగలరని ఆశిస్తున్నాను. బహుశా ఈ కాంగ్రెసు జరిగి వుంటే ఇంతవరకూ ఆటం బాంబులు లేనిదేశాలు వాటిని సంపాదించడం సమంజసం కాదు అని తీర్మానించి వుండేది అని రస్సెల్ పేర్కొన్నారు.

కాంగ్రెసుకు అనుమతి ఇచ్చి వుంటే అది సాంప్రదాయకంగా వస్తున్న స్విస్ తటస్థవిధానానికి, తమ సేనలకు అణ్వాయుధాలను సమకూర్చాలన్న స్వయం నిర్ణయాధికారానికి విరుద్ధమయి వుండేదని స్విస్ ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుతం ఈ కాంగ్రెసు వాయిదాపడింది. కాని ఈ ఏడాదిలోనే జర్మనీలోని బ్రిటనులో కాని జరుగుతారని తెలుస్తోంది.

కార్మికుల కష్టాలను తీర్చకపోతే తాను ఆమరణ నిరాహారదీక్ష పూనుతానని రాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామి ముఖ్యమంత్రి సంజీవరెడ్డికి ఒక విజ్ఞప్తి పత్రం యిచ్చారు.

ఆక్రమణల సవరణ బిల్లు

సెలెక్టు కమిటీకి పంపడానికి ఆంధ్ర శాసనసభ అంగీకారం

హైద్రాబాద్, జూలై 7

మద్రాసు ఆక్రమణల చట్టం ఆంధ్ర సవరణల బిల్లును సెలెక్టు కమిటీకి పంపించాలని ప్రతిపక్షం చేసిన ప్రతిపాదనను నేడు ఆంధ్ర శాసనసభలో రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు అంగీకరించారు.

ఆక్రమణ గురించి రాష్ట్రమంతటికీ ఒకేరకమైన నిబంధనలు వర్తించేటట్టు ఈ బిల్లు చేస్తుంది. ప్రభుత్వ భూములలోజరిగిన అక్రమ ఆక్రమణలపై ఎసెస్‌మెంటులోబాటు ఫీజు లేదా అద్దెకూడా వసూలుచేయడానికి ప్రభుత్వానికి ఈ బిల్లుద్వారా అధికారం దేకూరుతుంది.

ఇంతవరకు రెండుమంటి దురాక్రమణల విషయంలో పెనాల్టీలను విధించడం, తగు చర్యలను తీసుకోవడం తదితర అధికారాలు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరుకు మాత్రమే ఉన్నాయి. ఇప్పుడీ అధికారం తహసీల్దారుకు కూడా ఈ బిల్లువలన ఏర్పడుతుంది.

ఇంతవరకు రెవెన్యూబోర్డు ఇటువంటి విషయాలలో అంతిమనిర్ణయాధికారం, లేదా సవరణచేసే అధికారం కల్గివున్నది. ఇప్పుడుచేసిన మరొక ముఖ్యసవరణవల్ల ప్రభుత్వం ఇందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించి తగుచర్య తీసుకోడానికి వీలుఏర్పడుతుంది.

ప్రభుత్వ భూములలో నివసిస్తున్న హరిజనుల, పేదప్రజల ప్రయోజనాలకు పూర్తిగా తగిబిల్లు విఘాతం కల్గిస్తుందని ప్రభుత్వపక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులుకూడా తీవ్రంగా నిరసించారు. శివాయి జమాదార్లను బంజరుదార్లను తరలగొట్టి తొలగించడానికి ఈబిల్లు దోహదిస్తుందని వీరు నిరసించారు.

బ్రిటిష్, ఫ్రెంచి హత్యాకాండను మరవవద్దు

నాగీ ఉరితీతపై సోషలిస్టుపార్టీ తీర్మాన-

హైద్రాబాద్, జూలై 6

హంగరీ మాజీ ప్రధాని నాగీని ఉరితీయడం విచారకరమేగాని ఇంతకంటె ఘోర హత్యలను అల్జీరియా, సైప్రస్‌లలో జరుపుతున్న బూటకపు ప్రజాస్వామిక ఫ్రెంచి, బ్రిటిష్‌ప్రభుత్వాల చర్యలను భారత ప్రజలు విస్మరించరాదని ఇక్కడజరిగిన సోషలిస్టు పార్టీ జాతీయ కమిటీ సమావేశం ఒక తీర్మానం చేసింది.

ఇమ్రె నాగీ ఆయన సహచరులు స్వాతంత్ర్యపోరాట వీరులని పేర్కొంటూ వారి ఉరితీతలను ఖండిస్తూ ఈ తీర్మానం చేశారు. హంగరీలో మానవ స్వాతంత్ర్యాన్ని చంపివేశారంటూ అందులో పేర్కొన్నారు.

లకు తెలియకుండా, గోప్యంగా వుంచాలని మీరు భావిస్తున్నట్లు అనుమానం కలుగుతున్నది. ఈ అనుమానాన్ని మీరు తొలగించగలరని ఆశిస్తున్నాను. బహుశా ఈ కాంగ్రెసు జరిగి వుంటే ఇంతవరకూ ఆటం బాంబులు లేనిదేశాలు వాటిని సంపాదించడం సమంజసం కాదు అని తీర్మానించి వుండేది అని రస్సెల్ పేర్కొన్నారు.

కాంగ్రెసుకు అనుమతి ఇచ్చి వుంటే అది సాంప్రదాయకంగా వస్తున్న స్విస్ తటస్థవిధానానికి, తమ సేనలకు అణ్వాయుధాలను సమకూర్చాలన్న స్వయం నిర్ణయాధికారానికి విరుద్ధమయి వుండేదని స్విస్ ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుతం ఈ కాంగ్రెసు వాయిదాపడింది. కాని ఈ ఏడాదిలోనే జర్మనీలోని బ్రిటనులో కాని జరుగుతారని తెలుస్తోంది.

కేరళలో అవినీతి నిర్మూలన చట్టం

తేసున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడి

తిరువనంతపురం, జూలై 7

ప్రభుత్వోద్యోగులు లంచాలు తీసుకొనకుండా నివారించడంకోసం ప్రభుత్వం ఒక చట్టంచేయ సంకల్పించిందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు రాష్ట్ర శాసనసభ ప్రశ్నాసమయంలో చెప్పారు.

బెంగాలు ప్రభుత్వం ఇలాంటి చట్టం చేసిందని తెలిసి దాని ప్రతికోసం లేఖద్వారాయగా ఇంతవరకూ జవాబేరాలేదని ఆయన చెల్లడించారు.

ఇప్పుడు తాము తేవాలని సంకల్పించిన చట్టానికి వివరాలను ఇంకా తయారుచేయవలసి వుందన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ కోసెఫ్ జార్జి అడిగిన ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఇటీవల జేవీకరం ఎన్నికలో ఇద్దరు ప్రభుత్వోద్యోగులు కమ్యూనిస్టు అభ్యర్థితరఫున ప్రచారం చేసినట్లు ఫిర్యాదు వచ్చిందన్నారు.

విచారణ చేయగా అందులో ఒకరిపై వచ్చిన ఆరోపణ నిరాధారమని తేలిందనీ, రెండవవారిపై వచ్చిన ఆరోపణ ఇంకా విచారణలో వుందనీ చెప్పారు.

కేరళ ప్రభుత్వ యాజమాన్యాన రబ్బరుతోట

తిరువనంతపురం, జూలై 7

ప్రభుత్వం తమ యాజమాన్యాన ఒక రబ్బరు తోటను నాటాలని నిర్ణయించినట్లు పరిశ్రమలమంత్రి శ్రీ కె. పి. గోపాలన్ నేడు రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ఇందుకు ఒక పథకాన్ని సమర్పించవలసిందిగా తాము రబ్బరు బోర్డును కోరామన్నారు. ఇందుకోసం తాయేడాది బడ్జెటులో లక్ష రూపాయలనుకూడా కేటాయించామని చెప్పారు.